



# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక







సంపుటి: 4 సంచిక: 88, పేజీలు - 08

శనివారం, జులై 27, 2024 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati




## మళ్లీ నిరాశే

**- జ్యుడీషియల్ కస్టడీ పొడిగింపు**

**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** మద్యం కుంభకోణంలో అరెస్ట్ అయిన ఎమ్మెల్సీ కవిత ఇప్పట్లో బయటకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఈడీ, సీబీఐ వద్ద బలమైన సాక్ష్యాలు ఉండడంతో కవిత బెయిల్ పిటిషన్లు తిరస్కరణకు గురవుతున్నాయని. తాజాగా ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టు ఎమ్మెల్సీ కవిత జ్యుడీషియల్ కస్టడీని పొడిగిస్తూ మరోసారి ఉత్తర్వులు జారీ ఇచ్చింది. ఇదే కేసులో అరెస్టైన ఢిల్లీ సీఎం అర్వింద్ కేజ్రీవాల్‌తో సహా మాజీ డిప్యూటీ సీఎం మనీశ్

6లో ▶



## దసరాకే సర్పంచ్ ఎన్నికలు



- తెలంగాణలో త్వరలోనే మరో ఎన్నికల సంబురం
- సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో సర్పంచ్ ఎన్నికలు
- పాత రిజర్వేషన్లే అమలు చేయాలని యోచన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో మరో ఎన్నికల పర్వానికి త్వరలోనే నగారా మొగనుంది. గత డిసెంబర్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగ్గా ఈ ఏడాది మేలో పార్లమెంట్ ఎన్నికలు జరిగాయి. అయితే ఇప్పుడు అందరి దృష్టి సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికలపై పడింది. ఈ నేపథ్యంలోనే సచివాలయంలో పంచాయతీ రాజ్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికలపై మంత్రులు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,

6లో ▶

## కుట్రలు చేస్తే మూల్యం తప్పదు

**- కార్గిల్ వేదికగా పాక్‌కు మోదీ వార్నింగ్**



**న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్)** కార్గిల్ విజయ దివస్ సందర్భంగా పాకిస్థాన్‌తో జరిగిన యుద్ధంలో అమరులైన జవాన్లకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నివాళులర్పించారు. కార్గిల్ యుద్ధానికి 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా లడఖ్‌లోని ద్రాస్ సెక్టార్‌లో కార్గిల్ యుద్ధ స్మారకాన్ని శుక్రవారం మోదీ సందర్శించారు. జవాన్లకు నివాళులర్పించిన ఆయన దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టి పోరాడిన సైనికుల త్యాగాలకు యావత్ దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని అన్నారు ఈ సందర్భంగా పాకిస్థాన్‌పై విమర్శలు గుప్పించిన ప్రధాని దాయాదికి గట్టి హెచ్చరికలు చేశారు. చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి పాఠాలు నేర్చుకోలేదని మండిపడ్డారు. ఉగ్రవాదాన్ని సమూలంగా పెకిలిస్తామని వార్నింగ్ ఇచ్చారు.'పాక్ దుర్మార్గపు చర్యలు,

6లో ▶

## ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల

**- వైసీపీ హయాంలో రూ. 9.74 లక్షల కోట్ల అప్పులు**

- అభివృద్ధి చేస్తే తెలంగాణతో సమానంగా ముందుకు
- నాకు పేరు వస్తోందని పట్టిసీమను సరిగా పట్టించుకోలేదు
- అమరావతి అభివృద్ధి కొనసాగి ఉంటే రూ. 3లక్షల కోట్ల ఆస్తి
- ప్రభుత్వ ఆస్తులు తాకట్టు పెట్టి అప్పులు
- సూపర్ సిక్స్ లోని అన్ని హామీలు అమలు చేస్తామన్న చంద్రబాబు



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఏపీ సీఎం చంద్రబాబు శుక్రవారం అసెంబ్లీలో ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల చేశారు. ఈ సందర్భంగా శ్వేతపత్రంలోని అంశాలను ఆయన సభకు వివరించారు. నాడు విభజన సమయంలో ఏపీకి పన్నుల రూపేణా అందిన ఆదాయం 46 శాతం అని వెల్లడించారు. అదే సమయంలో 58 శాతం జనాభా ఉంది. అక్కడ్నించే సమస్యలు ప్రారంభం అయ్యాయని, ఆస్తులు హైదరాబాదులో ఉండిపోయాయని వివరించారు. విభజన చట్టంలోని షెడ్యూల్ 9, 10లోని అంశాలు ఇప్పటికీ పరిష్కారం చేసుకోలేకపోయామని చంద్రబాబు చెప్పారు. "రాష్ట్రంలో పట్టణ ప్రాంతాలు

6లో ▶

## ఆగస్టు 2 డెడ్ లైన్

**- ప్రభుత్వానికి కేటీఆర్ అల్టిమేటం**

- రాజకీయాల కోసం ప్రజలు, రైతులను ఇబ్బందులు పెట్టవద్దన్న కేటీఆర్
- కేసీఆర్‌ను బద్నాం చేయడానికే పంపులను ఆన్ చేయడం లేదని ఆరోపణ
- కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు కల్పతరువు అని వ్యాఖ్య



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయకుంటే 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను మేమే ఆన్ చేస్తామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రభుత్వానికి వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మీద కక్షతో రైతుల నోట్లో మట్టికొట్టే దుర్మార్గపు ఆలోచన చేయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు కేటీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు,

6లో ▶

## ఎల్ఆర్ఎస్ కొత్త విధివిధానాలు

- ఎల్ఆర్ఎస్ అమలుపై డిప్యూటీ సీఎం భట్టి సమీక్ష
- ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై సమీక్ష
- జిల్లాలవారిగా బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశాలు



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో గత ప్రభుత్వం తీసుకొచ్చిన "లేఅవుట్ క్రమబద్ధీకరణ పథకం" అమలుపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్ఆర్ఎస్ వల్ల ప్రజలపై తీవ్ర భారం పడనుందంటూ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో విమర్శించిన కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త విధివిధానాలు తీసుకురావాలని యోచిస్తోంది. ఈ మేరకు ఎల్ఆర్ఎస్ అమలుపై సచివాయలంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డితో కలిసి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క సమీక్ష నిర్వహించారు. ఎల్ఆర్ఎస్ విధివిధానాల కసరత్తుపై

6లో ▶

### హామీలు అమలు చేయాల్సి వస్తుందనే

## బడ్జెట్ పెట్టడం లేదు

**- చంద్రబాబుపై జగన్ సంచలన ఆరోపణలు**



**అమరావతి (ప్రశ్న న్యూస్)** ఆంధ్రప్రదేశ్‌లో భయానక వాతావరణం ఉందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. బడ్జెట్ పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడ ఎన్నికల హామీలు అమలు చేయాల్సి వస్తుందో అని చంద్రబాబు భయపడుతున్నారని విమర్శించారు. ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రత్యర్థులను బెదిరిస్తున్నారని అన్నారు. అందులో మీడియాను కూడా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు.

### రాష్ట్రం ఎటు పోతోంది

రాష్ట్రం ఎటు వైపు వెళ్తుందో అందరూ ఆలోచించాలని మాజీ సీఎం జగన్ పిలుపునిచ్చారు. గత 52 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, ఆస్తులు ధ్వంసం చూస్తుంటే పురోగతి వైపు వెళ్తుందా? రివర్స్‌లో వెళ్తోందా అనే అనుమానం కలుగుతుంది అన్నారు. ప్రశ్నించే వాళ్లు లేకుండా ఉండేలా పాలన సాగుతోందని ఆరోపించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు.

### పూర్తి బడ్జెట్ ఎప్పుడు

హామీలపై ప్రజలు నిలదీస్తారని భావించే బడ్జెట్ కూడా పెట్టలేని అధ్వానమైన స్థితిలో

6లో ▶

## ధరణిపై సమీక్ష

- సమీక్షలో పాల్గొన్న మంత్రి పొంగులేటి, సీఎస్ శాంతికుమారి
- ధరణిలో సమస్యలు, మార్పులు-చేర్పులపై చర్చ
- అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేసిన సీఎం



**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** ధరణి సమస్యలపై శాశ్వత పరిష్కారం కోసం అవసరమైతే సమగ్రమైన చట్టం రూపొందించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. ధరణిలో సవరణలు చేస్తున్న సందర్భంగా కొత్తగా సమస్యలు తలెత్తకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ధరణి సమస్యలపై ముఖ్యమంత్రి సచివాలయంలో శుక్రవారం ఉన్నతస్థాయి సమావేశంలో సమీక్షించారు. ఈ సందర్భంగా సవరణలు చేసే క్రమంలో ప్రజల అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోవాలని సీఎం సూచించారు. సమస్యల పరిష్కారానికి మరింత లోతుగా అధ్యయనం చేయాలని,

6లో ▶

## హైదరాబాద్‌లో వైన్ షాపులు బంద్

- మద్యం ప్రియులకు హైదరాబాద్ పోలీసుల బ్యాడ్ న్యూస్
- రెండు రోజుల పాటు వైన్స్ దుకాణాలు బంద్
- మహంకాళీ బోనాల దృష్ట్యా పోలీసులు ఆంక్షలు




హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మద్యం ప్రియులకు మరోసారి బ్యాడ్ న్యూస్ వినిపించారు హైదరాబాద్ పోలీసులు. ఆషాఢ మాసాన్ని పురస్కరించుకుని హైదరాబాద్ నగరంలో బోనాల వేడుకలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. అయితే చివరి ఆదివారం రోజున నగరంలో మహంకాళీ బోనాల సంబురం కన్నుల పండుగగా

6లో ▶

## గోదావరి వరద బాధితులందరకీ సాయం

**- చంద్రబాబు కీలక ప్రకటన**

6లో ▶



## బ్యారేజ్ కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది

**- కేటీఆర్‌కు ఉత్తమ్ కుమార్ రెడ్డి చురుకులు**

- మేడిగడ్డ పిల్లర్లు 6 అడుగులు లోపలికి కుంగాయన్న మంత్రి
- కాళేశ్వరం ప్రాజెక్టు వ్యయాన్ని బీఆర్ఎస్ భారీగా పెంచిందని మండిపాటు
- ఈ ప్రాజెక్టు రన్నింగ్ కాస్ట్ చాలా ఎక్కువే అని విమర్శ

6లో ▶



## పాఠశాల పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ పంపిణీ

- ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులను ఆదరించాలి

- గోవింద్ జావర్, కైలాష్ ఝావర్



మంథని ( ప్రశ్న న్యూస్) ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుండడం ఎంతో సంతోషం కనిపిస్తుందని ప్రముఖ సామాజిక కార్యకర్తలు గోవిందు జావర్, కైలాష్ జావర్ లు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో నైపుణ్యం కలిగిన నిరుపేద విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని అలాంటివారికి సహాయం చేయాలని సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వారు తెలిపారు. స్థానిక శ్రీరామ మెడికల్ షాపు నిర్వహిస్తున్న గోవింద్, కైలాష్ ఝావర్ లను ప్రధానోపాధ్యాయులు సురేష్ కుమార్ ఈ సందర్భంగా అభినందించారు. వారి సోదరుడు దివంగత సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ వార్డ్ సభ్యుడు వినోద్ కుమార్ జావర్ ( లడ్డు బాయ్ ) తాత చగన్ లాల్ జ్ఞాపకార్థం ఇవి అందజేసినట్లు గోవిందు, కైలాషులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు దహగం లక్ష్మి, శ్రీదేవి, రమేష్, సుజాత, రేణుక, విజయ్ కుమార్, చంద్రమౌళి, కృష్ణ, ఫక్రుద్దీన్ లతోపాటు అభినవ్, రాజు, పవన్, నితీష్, వెంకట్, మను సాయి, సంజీవ్ పాల్గొన్నారు.

## తూర్పాటి నానికి మహానంది జాతీయ పురస్కారం



మంథని ( ప్రశ్న న్యూస్) మంథని పట్టణానికి చెందిన ప్రముఖ నృత్య కళాకారుడు తూర్పాటి నాని మహానంది జాతీయ పురస్కారానికి ఎంపికయ్యాడు. 2024 సంవత్సరానికి గాను.. భరతనాట్యం నృత్య కళాకారుడు నాని జిల్లాస్థాయి. రాష్ట్రస్థాయి. జాతీయస్థాయిలో.పలు ప్రదర్శనలు చేసినందుకు. విశ్వవిఖ్యాత ఆర్ట్స్ అండ్ కల్చరల్ అకాడమీ సంస్థ ఆధ్వర్యంలో ఈనెల 28న త్యాగరాజ గానసభ చిక్కడపల్లి.. హైదరాబాద్ లో తెలంగాణ ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు చేతుల మీదుగా అవార్డును అందుకోనున్నారు నానికి అవార్డు రావడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

## మీ పట్ల ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే మీ ఇంట్లో వాళ్లకి పాఠశాల ఉపాధ్యాయులకి చెప్పాలి .

చేరాల వంశీ



మంతని ( ప్రశ్న న్యూస్)ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలోనే మధ్యాహ్న భోజనం చేయాలని జాతీయ విద్యార్థి సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేరాల వంశీ పేర్కొన్నారు. హైదరాబాద్ లో ప్రాథమిక పాఠశాలను సందర్శించారు. విద్యార్థులకు అందిస్తున్న మెనూ గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ఆయన మాట్లాడుతూ.. ప్రతిరోజు ఇంటి వద్ద నుండి టిఫిన్లు తెచ్చుకోవద్దన్నారు. ఎవరైనా మీ పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే మీ ఇంట్లో వాళ్లకి, పాఠశాల ఉపాధ్యాయులకు, హెడ్మాస్టర్ కి చెప్పాలని, ఎవరైనా ఏమైనా తినుబండారాలు ఇస్తే తీసుకోవద్దని సూచించారు, ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అనిల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎచ్ డి కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలి

మాజీ జెడ్పిటీసీ గంట వెంకట రమణారెడ్డి డిమాండ్.



మంథని (ప్రశ్న న్యూస్) కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న ఎచ్ డి కంపెనీ యాజమాన్యం పై చర్యలు తీసుకోవాలని మాజీ జెడ్పిటీసీ గంట వెంకట రమణారెడ్డి డిమాండ్ చేశారు. యాజమాన్యం నిర్లక్ష్యం వల్ల కార్మికుడి కళ్ళకి తీవ్ర గాయాలయ్యాయని, ప్రమాదం జరిగి 24 గంటలైనా సింగరేణి యాజమాన్యం స్పందించలేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. కార్మకునికి యాభై లక్షలు ఎక్షగ్రేషియ ఇవ్వాలని కంపెనీ ముందు ఆందోళన చేశారు.

# సీఎంగా జగన్ ఉండి ఉంటే..!

## - వైసీపీకి కొత్త నినాదం ఇచ్చిన అధినేత

అమరావతి (ప్రశ్న న్యూస్) ఏపీలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికి వైసీపీ శ్రేణులను జగన్ సిద్ధం చేశారు. కూటమి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గతంలో ఇచ్చిన పథకాలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని కోసం జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని తీసుకొచ్చారు.

**- పథకాల అమలు ఎప్పుడు**

శుక్రవారం మీడియాతో మాట్లాడిన జగన.. తమ హయాంలో చేసిన పథకాలను వివరించారు. హామీలను అమలు చేసే ఉద్దేశం లేకపోవడంతోనే శ్వేతపత్రం అని ఆర్థిక విధ్వంసం అంటూ కబుర్లు చెబుతున్నారని ఆరోపించారు జగన్. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతుందని ఇప్పటి వరకు పథకాలకు సంబంధించిన అప్‌డేట్ ఇవ్వడం లేదన్నారు.

**- జగన్ పథకాలు గుర్తు చేసే వ్యూహం**

పథకాలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలు గుర్తు చేస్తున్నారు. జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని అందుకున్నారు. ఇప్పుడు అధికారంలో జగన్ ఉండి ఉంటే చాలా పథకాలు ప్రజలకు అందేవని బలంగా తీసుకెళ్లనున్నారు. ఇదే విషయం ప్రెస్‌మీట్లో జగన్ వివరించారు.

**- తల్లికి వందనం ఎప్పుడు**

రాష్ట్రంలో వైఎస్ జగన్ అధికారంలో ఉండి ఉంటే అమ్మఒడి వచ్చేదని ప్రజలు అనుకుంటున్నారని జగన్ అభిప్రాయపడ్డారు. తల్లికి వందనం పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. ప్రతి ఇంటికి వెళ్లిన టీడీపీ నేతలు ఎంత మంది పిల్లలు ఉంటే అందరికి డబ్బులు వస్తయని లెక్కలు వేసి మరీ చెప్పారని అన్నారు. తాము అధికారంలో ఉండి ఉంటే జూన్‌లో విద్యార్థుల తల్లులు ఖాతాల్లో డబ్బులు జమ అయ్యేవి అన్నారు. ఇప్పుడు డేటా అంటూ తప్పించుకుంటున్నారని ఆరోపించారు. డేటా ఏముందని ప్రతి ఊరిలో సచివాలయం ఉందని వారి వద్ద మొత్తం డేటా ఉంటుందని అడిగిన క్షణాల్లో వారు ఇచ్చేస్తారని చెప్పారు. ఇవ్వాలనుకుంటే ఒక్కరోజులో ప్రక్రియ పూర్తి చేయవచ్చని సూచించారు. తల్లికి వందనం కోసం 43 లక్షల మంది తల్లులు, 82లక్షల మంది పిల్లలు ఎదురుచూస్తున్నారని లెక్కలు చెప్పారు.

**- సీఎంగా జగన్ ఉండి ఉంటే**

సీఎంగా జగన్ ఉండి ఉంటే విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వచ్చేదని తల్లిదండ్రులు, విద్యార్థుల్లో ఉందన్నారు జగన్. ఇప్పటి వరకు విద్యాదీవెన, వసతి దీవెన ఇవ్వలేదని ఆరోపించారు. డబ్బులు ఇవ్వకపోగా కాలేజీలు ఇష్టం వచ్చినట్టు ఫీజులు పెంచుకునేందుకు అవకాశం ఇవ్వడంతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. జగన్ సీఎంగా ఉండి ఉంటే విద్యాదీవెన కింద ఫీజు, ఒక విడత లాడ్జింగ్, బోర్డింగ్ ఖర్చులకు డబ్బులు వచ్చేవని అన్నారు. వైసీపీ అధికారంలో ఉండి ఉంటే మహిళలకు సున్నా వడ్డీ రుణాలు వచ్చేవన్నారు జగన్. రైతులకు రైతుభరోసా వచ్చేదని అన్నారు. రైతులకు 20వేలు ఇస్తామన్న చంద్రబాబు మోసం చేశారని ఆరోపించారు. రైతు బీమా కూడా వచ్చేదని చెప్పుకొచ్చారు. అసలు ఇప్పటి వరకు రైతుల బీమా ప్రీమియం కట్టలేదని ఆరోపించారు. తాము అధికారంలో ఉండి ఉంటే కచ్చితంగా అది కూడా జరిగేదన్నారు. ఇలా అన్నింటినీ గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లాలని వైసీపీ భావిస్తోంది. పథకాలపై ప్రజల్లో చర్చ మొదలయ్యేలా చేస్తున్నారు. సూపర్ సిక్స్‌పై ప్రజలు ప్రశ్నించేలా చేస్తున్నారు.



# చంద్రబాబును పెద్దిరెడ్డి కొట్టారనే పగబట్టారు

## - మాజీ సీఎం జగన్ సంచలన వ్యాఖ్యలు

అమరావతి (ప్రశ్న న్యూస్) వైసీపీ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి కుటుంబాన్ని అప్రతిష్ట పాలు చేసేందుకే అనవసర నిందలు వేస్తున్నారని వైసీపీ అధినేత, మాజీ సీఎం జగన్ అన్నారు. మదనపల్లె సబ్ కలెక్టర్ కార్యాలయంలో పైళ్ల దగ్ధం ఘటనకు సంబంధించి శుక్రవారం మీడియా సమావేశంలో ఆయన సంచలన వ్యాఖ్యలు చేశారు. వినుకొండలో రషీద్ దారుణ హత్యను ఖండిస్తూ తాను అక్కడికి వెళ్తుంటే దాన్నుంచి ప్రజల దృష్టి మళ్లించడం కోసం మదనపల్లె ఘటనను తెరపైకి తెచ్చారని మండిపడ్డారు. సబ్ కలెక్టర్ కార్యాలయంలో అగ్ని ప్రమాదం జరిగితే.. అది కుట్ర అంటూ దుష్ప్రచారం చేస్తున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో గనులు, లీజులు, మైనింగ్ వ్యవహారానికి సంబంధించి మాజీ మంత్రి పెద్దిరెడ్డిపై అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. 'పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చంద్రబాబు క్లాస్ మేట్స్. కాలేజీలో ఉన్నప్పుడు చంద్రబాబును కొట్టారంట. ఆయన ఎప్పుడూ తట్టుకోలేడు, జీర్ణించుకోలేడు. పెద్దిరెడ్డి అంటే చంద్రబాబుకు తీవ్ర కోపం. అందుకే వారి కుటుంబంపై పగబట్టారు. పెద్దిరెడ్డి ఏ పోర్ట్ ఫోలియా తీసుకున్నా దానిపై చంద్రబాబు ఆరోపణలు చేస్తారు.' అని జగన్ పేర్కొన్నారు.

**- అప్పుడు ఎందుకు స్పందించలేదు.?**

మదనపల్లెలో అగ్ని ప్రమాదం జరిగితే, డీజీపీని హెలికాప్టర్‌లో పంపిన చంద్రబాబు ముచ్చుమర్రిలో బాలిక అదృశ్యమైతే చివరకు ఆమె మృతదేహం ఇంకా దొరక్కపోయినా స్పందించలేదని మాజీ సీఎం జగన్ మండిపడ్డారు. కేసు దర్యాప్తులో ఉండగానే ఎస్పీని బదిలీ చేశారని ఒక అనుమానితుడు లాకప్ డెత్‌కు గురయ్యాడని అన్నారు. 'రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయింది. 45 రోజుల్లో 12 మందిపై అత్యాచారం జరిగింది. మా ప్రభుత్వ హయాంలో దిశ పోలీస్ స్టేషన్లు, దిశ యాప్, మహిళలకు ఓ వరంలా ఉండేది. ఆపదలో ఉన్న మహిళలు యాప్‌ను వినియోగించినా, ఫోన్‌ను 5 సార్లు ఊపినా వెంటనే పోలీసులు అక్కడికి చేరుకునే వారు. ఇప్పుడు అవేవీ పని చేయడం లేదు. ఎందుకంటే మాకు మంచి పేరు వస్తుంది కాబట్టి.' అని జగన్ పేర్కొన్నారు. ఎన్నికల్లో పల్నాడు జిల్లాలో దారుణాలు జరిగాయని తమ పార్టీ సీనియర్ ఎమ్మెల్యేపై అక్రమంగా కేసు బనాయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తమకు అనుకూలంగా ఉండే ఎస్పీని తెచ్చుకుంటే ఇష్టానుసారంగా వ్యవహరించారని.. ఎన్నికల సంఘమే స్పందించి ఆయన్ను బదిలీ చేసినట్లు చెప్పారు.

**- ఏం సందేశం ఇవ్వదల్చారు.?**

వినుకొండలో వైసీపీ కార్యకర్త రషీద్‌ను దారుణంగా హతమార్చారని జగన్ అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో వైసీపీ కార్యకర్తలు, సానుభూతిపరులపై దాడులు పెరిగాయని మండిపడ్డారు. 'పుంగనూరులో ఎంపీ మిథున్ రెడ్డిపై దాడి చేశారు. మాజీ ఎంపీ వాహనం ధ్వంసమైంది. సీఎం కుమారుడు, మంత్రి నారా లోకేశ్ ఏకంగా రెడ్ బుక్ ప్రదర్శిస్తూ బెదిరిస్తున్నారు. ఇలా ఏం సందేశం ఇవ్వదల్చుకున్నారు.? ఈ రోజు ఏపీ అంటే అరాచకం, ఆటవికం, రెడ్ బుక్ పాలన. దీనిపై ఇప్పటికే ప్రజల్లో ఆలోచన మొదలైంది.' అంటూ జగన్ వ్యాఖ్యానించారు.



# నిరుద్యోగులూ నిరసనలు, ఆందోళనలు వద్దు

## - అన్నగా అండగా ఉంటానన్న సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) రాష్ట్రంలో నిరుద్యోగులు ఆందోళనలు, నిరసనలు చేయాల్సిన అవసరం లేదని అన్నగా వారి కోసం తాను అండగా ఉంటానని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రంగారెడ్డి జిల్లాలోని వట్టినాగులపల్లిలో నిర్వహించిన అగ్నిమాపక శాఖ పాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన శుక్రవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా 483 ఫైర్ మెన్స్, 155 డ్రైవర్ ఆపరేటర్స్‌కు నియామక పత్రాలు అందజేశారు. శిక్షణలో ప్రతిభ కనబరిచిన వారికి అవార్డులు అందించారు. 'ఫైర్‌మెన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువకులకు శుభాకాంక్షలు. సమాజాన్ని కాపాడాలన్న ఉద్దేశంతో ముందుకు వచ్చిన మీ అందరినీ అభినందిస్తున్నా. ప్రజల ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వం ముందుకెళ్తుంది. అందులో భాగంగానే విద్య, వ్యవసాయానికి బడ్జెట్‌లో ఎక్కువ నిధులు కేటాయించాం.' అని తెలిపారు.

**- ఒకటో తేదీనే జీతాలు**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ ఉద్యోగులకు ప్రతి నెలా ఒకటో తేదీనే జీతాలు ఇస్తున్నట్లు సీఎం రేవంత్ చెప్పారు. నిరుద్యోగ సమస్యే ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుకు అత్యంత కీలకంగా మారిందని అన్నారు. 'గత పదేళ్లు నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం ఎదురుచూశారు. కాంగ్రెస్ హయాంలో 90 రోజుల్లోనే 31 వేల నియామక పత్రాలు అందించాం. విద్య, వ్యవసాయానికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. పేదలకు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం. వాస్తవాలకు అనుగుణంగానే బడ్జెట్ ప్రవేశపెట్టాం.



అగ్నిమాపక శాఖలో ఉద్యోగం అంటే జీతభత్యాల కోసం చేసేది కాదు. ఓ సామాజిక బాధ్యతతో విపత్తుల సమయంలో ప్రజలను రక్షించేలా విధులు నిర్వహిస్తారు. నిరుద్యోగులు ఆందోళనలు చేయాల్సిన అవసరం లేదు. మంత్రులు, ఉన్నతాధికారులను కలవండి. మీకు అన్నగా అండగా ఉంటా. గ్రామాల్లో కొందరు యువకులు పేరెంట్స్‌ను సరిగ్గా చూడడం లేదని నా దృష్టికి వచ్చింది. దయచేసి మీకు రెక్కలు వచ్చాక కుటుంబాన్ని విడిచి వెళ్లొద్దని కోరుతున్నా.' అని సీఎం పేర్కొన్నారు.

## విద్యుత్ అధికారులతో కార్పొరేటర్ పర్యటన

కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్)కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ పరిధిలోని పతేనగర్ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీలో నాలుగు స్తంభాలు వంగిపోయి పడిపోయే ప్రమాదం ఉందని స్థానికులు కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ దృష్టికి శుక్రవారం తీసుకువెళ్లారు. ఈ మేరకు డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ ఏడిఈ సూర్య ప్రకాష్ మరియు ఏఈ మౌనిక కలిసి నేతాజీ కాలనీలలో వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులతో కలిసి పర్యటించారు. ఆ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ అత్యవసర వర్క్ కింద అనుమతి తీసుకుని నాలుగు స్తంభాలు త్వరగా వేయాల్సిందిగా ఆయన కోరారు. అందుకు స్పందన అధికారులు అతి త్వరలో విద్యుత్ స్తంభాలు వేస్తామని ఏడిఇ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేతాజీ కాలనీ జనరల్ సెక్రెటరీ రాంనర్సయ్య కృష్ణాచారి, స్వామి ఎల్వి నాయుడు, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మెదక్ బస్ స్టాండ్ నీ పరిశుభ్రంగా ఉంచాలి

- ప్రయాణికులకు ఎలాంటి సమస్య లేకుండా చూడాలి
- మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలి
- వర్షపు నీరు నిలవకుండా చూడాలి
- బస్టాండ్ లో ఉన్న కిరణా షాపుల్లో సరసమైన ధరలకే వస్తువులను అమ్మాలి
- మెదక్ ఆర్డీఓ రమాదేవి





మెదక్(ప్రశ్న న్యూస్) స్థానిక మెదక్ బస్టాండ్ ను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశాల మేరకు మెదక్ ఆర్ డి ఓ రమాదేవి, మెదక్ తహసిల్దార్ శ్రీనివాస్ లు డిపో మేనేజర్ సురేఖ తో శుక్రవారం బస్టాండ్ ను పరిశీలించారు. మెదక్ ఆర్ డి ఓ రమాదేవి ప్రయాణికులను బస్టాండ్ లో ఉన్న సౌకర్యాల గురించి అడిగారు. బస్సుల సమయపాలన గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రయాణికులకు గల అసౌకర్యాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆర్డీవో రమాదేవి మాట్లాడుతూ బస్టాండ్ ఏరియా అంతా పరిశుభ్రంగా ఉండాలని, మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రపరచాలన్నారు. బస్టాండ్ ఏరియా లో నీరు నిలవకుండా సత్వరమే చర్యలు తీసుకోవాలన్నారు. బస్టాండ్ ఏరియాలో ఉన్న కిరణా షాప్ లో సరసమైన ధరలకే వస్తువులను అమ్మాలని, ఒకవేళ అధిక ధరకు వస్తువులను అమ్మితే చర్యలు తీసుకుంటామని నిర్వాహకులను హెచ్చరించారు. ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యాలు కలవకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య కార్మికులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్

**పోతరవేని క్రాంతి - మత్స్యశాఖ జిల్లా డైరెక్టర్**



మంథని ( ప్రశ్న న్యూస్) రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రాష్ట్ర బడ్జెట్ లో మత్స్య పారిశ్రామిక సహకార సంఘానికి నిధులు కేటాయించకపోవడంతో సిగ్గుచేటు ..ప్రభుత్వం ఏర్పాటు లో మత్స్య కార్మికులు తమ వంతు సహకారం అందించిన విషయం మరువరాదు.. ఈ శాఖలో ముదిరాజ్ లు బెస్త ఎస్సీ ఎస్టీ మొదలయిన అన్ని బలహీనవర్గాల కులాలు ఉన్నందున ప్రభుత్వం లో మత్స్యశాఖ అతి కీలకమయినా కూడా మా మత్స్యశాఖ కు నిధులు కేటాయించక పోవడం శోచనీయం ఇది ముమ్మాటికీ ప్రభుత్వ వైఫల్యమే...అంతేకాకుండా నూతన ప్రభుత్వం ఏర్పడి ఎనిమిది నెలలు అయిన ఇప్పటి వరకు చేప పిల్లల పంపిణీ ఊసే లేదు ..గత ప్రభుత్వం మత్స్య శాఖ కు నిధులు కేటాయించడమే కాక కార్మికుల జీవనోపాధికి అనేక ప్రజా పథకాలను వెహికిల్స్ ఎక్సెల్ ఆవు కొట్టకుండా%శ్రీ% బైక్స్ పడవలు వలలు ఐస్ ఫ్యాక్టరీ కోల్డ్ స్టోరేజ్ బాక్సలు రక్షణ వలయాలు ప్రవేశపెట్టడం జరిగింది కొత్త ప్రభుత్వంలో మత్స్యకార్మికులు ఎన్నో ఆశలతో బడ్జెట్ లో నిధులు కేటాయించి కొత్త పథకాలు ప్రవేశపెడుతారని కలలు కన్న కార్మికుల ఆశల్లో నీళ్ళు చల్లుతూ నిరాశపరచడమే కాకుండా ప్రతి సంవత్సరం జరిగే చేప పిల్లల పంపిణీ కార్యక్రమం కూడా ఇప్పటి వరకు చేయక పోవడం ఈ ప్రభుత్వం మత్స్యకార్మికులను చిన్న చూపు చూస్తుంది అనడానికి ఇదే పెద్ద నిదర్శనం..సరైన సమయం లో చేప పిల్లల పంపిణీ చేయకపోతే రాష్ట్రంలోని మత్స్యకార్మికుల కుటుంబాలన్ని దిక్కుతోచక రోడ్డున పడే ప్రమాదం ఉన్నందున గౌరవ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు గారు వెంటనే మత్స్య కార్మికుల కుటుంబాలను దృష్టి లో పెట్టుకొని మత్స్యశాఖ కు నిధులు కేటాయించే విధంగా చొరవ చూపి రాష్ట్రం లోని మత్స్య కార్మికులను ఆదుకొవాలని కోరనైనది...ఈ కార్యక్రమంలో గాజుల పల్లి మత్స్యశాఖ అధ్యక్షులు కొంగల మహేందర్ డైరెక్టర్లు కుంట బద్రి గుండా సాగర్ సభ్యులు మబ్బు నాగరాజు వేల్పుల పెద్దులు తదితరులు పాల్గొన్నారు

## నాగర్ దొడ్డి గ్రామాన్ని సందర్శించిన జపానీ యూనివర్సిటీ విద్యార్థిని విద్యార్థులు

**సేంద్రియ వ్యవసాయంతో - ప్రతి రైతు ఆర్థికంగా బలపడాలి**

**డాక్టర్ అశోక్ సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త**



మల్దకల్ (ప్రశ్న న్యూస్) స్వచ్ఛంద సేవా సంస్థ వారు బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన కొరకు దత్తతను తీసుకున్నటువంటి జోగులాంబ గద్వాల జిల్లా, మల్దకల్ మండలం నాగరుదొడ్డి గ్రామానికి జపాన్ దేశంకు చెందినటువంటి జపానీ యూనివర్సిటీ నుండీ వచ్చినటువంటి విద్యార్థిని విద్యార్థులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను మరియు సేంద్రియ వ్యవసాయ సాగు గురించి తెలుసుకోవడం కొరకు గ్రామాని సందర్శించడం జరిగింది. సేంద్రియ వ్యవసాయం గురించి తెలుసుకోవడానికి విచ్చేసినటువంటి విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం గురించి తెలియచేయడానికి .హైదరాబాద్ నుండి వచ్చినటువంటి సీనియర్ వ్యవసాయ శాస్త్రవేత్త, డాక్టర్ అశోక్ తెలియజేస్తూ సేంద్రియ వ్యవసాయం చేయడం చాలా సులభ పద్ధతి మరియు తక్కువ పెట్టుబడితో సేంద్రియ వ్యవసాయంను చేయవచ్చు, సేంద్రియ వ్యవసాయం చేయడం వలన రైతులు తక్కువ పెట్టుబడి ఉంటుంది మరియు రాబడి ఎక్కువగా ఉంటుంది రసాయనిక ఎరువులు మరియు క్రిమిసంహారక మందులు వాడవలసిన అవసరం ఉండదు. అధిక రసాయన ఎరువులు మరియు అధిక క్రిమిసంహారక ఎరువులు వాడడం వలన వ్యవసాయ భూమిలోని పోషకపదార్థాలు తేమ శాతం దెబ్బతింటుంది రైతులకు పెట్టుబడి ఎక్కువగా అవుతుంది. పూర్వకాలము భారత దేశంలో వ్యవసాయంను ఆవు పేడ, ఆవు మూత్రంతో వానపాములతో ఆకులతో సేంద్రియ ఎరువులుగా మార్చుకొని సేంద్రియ వ్యవసాయని మన పూర్వీకులు పెద్దలు, సాగు చేసేవారు సేంద్రియ వ్యవసాయం ద్వారా పండించినటువంటి పంటలు శ్రేష్టమైనవి మరియు మానవ మనుగడకు ఎలాంటి ముప్పు వాటిలేది కాదు కనుక ప్రతి రైతు రసాయన ఎరువులు మరియు క్రిమిసంహారక మందులను వాడకుండగా సేంద్రియ వ్యవసాయంను సాగు చేసుకోవాలని ప్రతి రైతు ఆర్థికంగా బలపడాలని తెలియజేసినారు జపాని యూనివర్సిటీ విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయ సాగు పద్ధతులు గురించి తెలియజేసి క్షేత్రస్థాయిలో నాగర్ దొడ్డి గ్రామం రైతులు సాగు చేస్తున్నటువంటి ఆర్గానిక్ పత్తిపొలాలను చూయించడం జరిగినది. విద్యార్థులు రైతులతో మాట్లాడడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో విద్యార్థుల టీం లీడర్ ఇనాగాకి వివాసకి డాక్టర్ అరుణ్ స్పీడు సంస్థ అధ్యక్షులు రవి ప్రకాష్, గ్రామ రైతులు గ్రామ పెద్దలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## శాంతియుతంగా జాతర జరుపుకోవాలి

**- ఇన్స్ పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి**



బోయిన్పల్లి (ప్రశ్న న్యూస్) బోయిన్పల్లి పోలీస్ స్టేషన్లో వివిధ దేవాలయాల నిర్వాహకులతో శుక్రవారం ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా బేగంపేట్ ఏసిపి గోపాల్ కృష్ణా పాల్గొని మాట్లాడుతూ బోనాల జాతరను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఎటువంటి అల్లర్లకు, అసాంఘిక కార్యకలాపాలకు చోటు ఇవ్వకుండా చూసుకోవాలని అన్నారు. ఎలాంటి అనుమానం కలిగిన, అనుమానిత వ్యక్తులు కనిపించిన వెంటనే తమకు సమాచారమివ్వాలని కోరారు. డీసీపీ సాధన రేష్మి పెరుమాళ్ ఆదేశాలతో భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. రౌడీ షీటర్లు అసాంఘిక శక్తుల పట్ల కఠినంగా వ్యవహరిస్తామని చట్టబద్ధ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమావేశంలో ఆలయాల నిర్వాహకులు, డీఐ సర్దార్ నాయక్ పాల్గొన్నారు.

## కార్గిల్ యుద్ధ వీరుల త్యాగాలు చిరస్మరణీయం

**బాచుపల్లిలో బీజేపీ నాయకుల క్రొవ్వత్తుల ర్యాలీ**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) కార్గిల్ యుద్ధంలో వీరోచితంగా పోరాడి అసువులు బాసిన ఎందరో భారత సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని బీజేపీ ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు పేర్కొన్నారు. కార్గిల్ దివస్ను పురస్కరించుకుని శుక్రవారం బాచుపల్లి బీజేపీ అధ్యక్షులు ప్రసాద్ రాజు ఆధ్వర్యంలో బాచుపల్లిలో క్రొవ్వత్తుల ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దాసి నాగరాజు పాల్గొని బీజేపీ నాయకులు, కార్యకర్తలతో కలిసి బాచుపల్లిలో క్రొవ్వత్తులతో ర్యాలీ నిర్వహించారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన వీర జవాన్లకు జోహార్లు అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. అనంతరం దాసి నాగరాజు మాట్లాడుతూ భారత సైనికులు దేశానికి రక్షణ కవచంలా ఉండటం వల్లనే మనందరం ప్రశాంతంగా సుఖసంతోషాలతో జీవిస్తున్నామని, సైనికులు వారి ఆరోగ్యాన్ని, కుటుంబ జీవితాన్ని పణంగా పెట్టి కాపలాగా ఉంటున్నారని, దేశానికి అన్నం పెట్టే రైతన్నకు, దేశ సైనికులకు మనందరం ఎప్పటికీ రుణపడి ఉంటామని తెలిపారు. 1999 లో జరిగిన కార్గిల్ యుద్ధంలో ఎంతో మంది భరతమాత ముద్దుబిడ్డలు నేలకొరిగారని వారి త్యాగలను గుర్తు చేశారు. ఈ ర్యాలీ నిర్వహించి అమరవీరులకు ఘనమైన నివాళులర్పించారు. ప్రతీ ఒక్కరూ దేశ సమైక్యతకు కట్టుబడి ఉండాలని, దేశభక్తి భావం మరింతగా పెంపొందించుకోవాలని సూచించారు. ఈ ర్యాలీలో మల్కాజ్గిరి పార్లమెంట్ కో-కన్వీనర్ డాక్టర్ ఎంఎస్ రాజు, సీనియర్ నాయకులు కాసాని నరసింహ, సుబ్బారావు, బీజేపీ అర్బన్ జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, అర్బన్ జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, ప్రగతినగర్ అధ్యక్షులు నరేంద్రచౌదరి, పద్మప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఇన్సూరెన్స్, పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్**




కూకట్ పల్లి (ప్రశ్న న్యూస్) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాం (డిసిడిపి) కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ భగత్ సింగ్ పార్క్లో సనత్నగర్ పోస్ట్ ఆఫీస్ వారిచే నిర్వహించనున్నట్లు తెలిపారు. సేవలను పోస్ట్ ఆఫీస్ ఇన్సూరెన్స్ సేవలు, గంగా జల్ లాంటి సేవలు అందించడం ద్వారా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఫతేనగర్ కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవకాశాలు ఇలాంటి పోస్ట్ ఆఫీసు సేవలు తన కార్పొరేషన్ పరిధిలోని ప్రజలు అందరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భవిష్యత్తులో పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రజలకి చేరదీయడంలో తన వంతు కృషి చేస్తానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరెండెంట్ రామకృష్ణ, అసిస్టెంట్ సూరెండెంట్ శ్రీనివాస్ నాయక్, ఎస్ పి ఎం గోవిందారావు, ఫతేనగర్ డివిజనల్ మహిళా ప్రెసిడెంట్ శిల్ప, డివిజన్ సెక్రటరీ భిక్షపతి, సురేందర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమం రెండు రోజుల పాట జీహెచ్ఎంసీ కమ్యూనిటీ హాల్ భగత్ సింగ్ పార్క్ లో కొనసాగుతున్నట్లు సిబ్బంది తెలిపారు.

## ఆండాళ్ అమ్మవారి ఊంజల్ సేవా ఉత్సవం



యాదగిరిగుట్ట (ప్రశ్న న్యూస్) ప్రముఖ పుణ్యక్షేత్రం లో యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం శుక్రవారం ఆలయంలో నిత్య పూజలతో పాటు సంప్రదాయ పర్వాలు నిర్వహించారు. గర్భాలయంలో స్వయంభులకు ఆస్థాన పరంగా పూజించిన తదుపరి సాయంత్రం వేళ ఆండాళ్



అమ్మవారి ప్రత్యేక అలంకరణలతో తీర్చిదిద్ది ఉంజల్ సేవా ఉత్సవాన్ని చేపట్టారు. ముత్యాల పల్లకి పై అలంకృత అయిన అమ్మవారిని ఆరాధిస్తూ పూజారులు హారతి నివేదించారు. ఆస్థాన విద్వాంసులు సన్నాయి రాగాలు డోలు వాయిద్యాలు మేళతాళాల తో సంకీర్తనలు పలికించి అమ్మవారికి నివేదన సమర్పించారు. ప్రధాన ఆలయంలో శుక్రవారం పురస్కరించుకొని ఆండాళ్ అమ్మవారి ఉంజల్ సేవ మహోత్సవం ఆలయ అర్చకులు నిర్వహించారు. శుక్రవారం వివిధ కైంకర్యాల్లో వచ్చిన ఆదాయం.9, 43,076/- యాదాద్రి ఆలయ అధికారులు తెలిపారు.

## మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేసికి వినతి పత్రం



నిజామాబాద్(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా గిరిజన మోర్చా జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జేసీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు వినతి పత్రం జే సి కి ఇవ్వడం జరిగింది.కాంగ్రెస్ ప్రభుత్వం చేవెళ్లలో వేదికగా ఇచ్చిన ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ మరిచిన వాటిని వెంటనే అమలు చేయాలని ఎస్టి మోర్చా అధ్యక్షులు కిసాన్ నాయక్ కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బాదవత్ కిషన్ నాయక్ ,ఉపాధ్యక్షుడు మోహన్ నాయక్, ఉపాధ్యక్షులు హరి సింగ్ నాయక్,కోశాధికారి బాదావత్ సేవాలాల్ నాయక్,సరి చంద్, నరేందర్ నాయక్,చందర్ నాయక్,బాలు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## కందికొండ కుమారస్వామి గుండె పోటుతో మరణించడం విచారకరం

**-ఎంసిపిఐ(యు) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) వరంగల్ జిల్లా కమిటీ సభ్యులు కందికొండ కుమారస్వామి మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐ(యు) గ్రేటర్ కార్యదర్శి మైదం శెట్టి రమేష్ అన్నారు. గురువారం వరంగల్ పట్టణంలో జరిగిన ప్రజా ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న ఆయన గుండె పోటు తో ఆకస్మికంగా మరణించడం విచారకరమన్నారు.ఈ మేరకు కందికొండ కుమారస్వామి చిత్రపటానికి స్టాలిన్ నగర్ లో మైదం శెట్టి రమేష్ ఎంసిపిఐ యు పార్టీ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాలకవర్గాల అనుసరించే ప్రజావ్యతిరేక విధానాలను ఎండగట్టడానికి గీసుకొండ మండల ప్రాంతంలోని అనేక గ్రామాలతో పాటు వరంగల్ జిల్లాలో అలుపెరుగని ప్రజా పోరాటాలు చేశారని అన్నారు.ఎంసిపిఐ యు పార్టీని, బలోపేతం చేయడానికి ఎనలేని కృషి చేశారని గుర్తు చేశారు. కమ్యూనిస్టు పార్టీ ఆశయానికి కట్టుబడి నిరంతరం ప్రజల నోట్లో నాలుకల జీవించిన కుమారస్వామి ఆశయా సాధనకై కృషి చేస్తామన్నారు. ప్రస్తుత మతోన్మాద, అవకాశవాద తప్పుడు రాజకీయాలను ఎండకట్టడానికి ప్రజా పోరాటాలు నిర్వహించేందుకు కార్యకర్తలు కృషి చేయాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎంసిపిఐ(యు) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు వనం సుధాకర్, గ్రేటర్ హైదరాబాద్ సహాయ కార్యదర్శి తుడుం అనిల్ కుమార్,కమిటీ సభ్యులు తాండ్ర కళావతి, పి.భాగ్యమ్మ,ఇస్లావత్ దశరత్ నాయక్, మియాపూర్ డివిజన్ కమిటీ సభ్యులు గూడ లావణ్య,యం రాణి,ధార లక్ష్మి, పి.విజయలక్ష్మి,కే. సాలమ్మ, వెంకటాచారి,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బోయిన్ పల్లి ఏఎంసీ కమిటీ

# శ్రావణంలో కొలువు తీరనుందా.?

- ఫిబ్రవరిలో మైనంపల్లి సిఎంకు సిఫార్సు, స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ లేఖతో జత చేస్తూ వ్యవసాయ సహకార శాఖ తెలంగాణ ప్రభుత్వం నుంచి జూలై 19 ఆమోద ముద్ర
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతు రావు
- బోయిన్ పల్లి ఏఎంసీ ఆరో ఛైర్మన్ గా బాధ్యతలు చేపట్టునున్న ఆర్.ఆనంద్ బాబు
- భగవంతుని పైనమ్మకం,అన్నపై విశ్వాసం, సేవ చేయాలనే దృఢ సంకల్పంతో ముందుకు పోతా ఆర్ఏజీ
- "సిఎంవో టూ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్"కి లేఖ
- బోయిన్ పల్లి ఏఎంసీ ఛైర్మన్ పదవి కోసం మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి, తాజా ఎమ్మెల్యే శ్రీ గణేష్ సిఫార్సులు
- ఇద్దరి సిఫార్సుల లేఖలను జత చేస్తూ, డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ కి పంపిన సిఎంవో అధికారులు
- రూల్ ఆఫ్ రిజర్వేషన్, మార్కెట్ చట్టం ప్రకారం నిబంధనలకు అనుగుణంగా ఏఎంసీ పదవి పై లేఖలో ఉన్నవారు అర్హులా కాదా.?
- త్వరలో ప్రభుత్వానికి నివేదిక కోరిన సిఎంవో అధికారులు
- గత ఐదు మాసాలుగా ఊరిస్తున్న ఛైర్మన్ పదవికి తెర పడేనా.?
- బోయిన్ పల్లి ఏఎంసీ ఛైర్మన్ పదవి, సభ్యులపై ఉత్కంఠ, కాంగ్రెస్ పార్టీలోకి వలస వచ్చి ఎమ్మెల్యేగా గెలిచి,పార్టీకి సేవ చేయ్యని వాళ్ళకి, జంప్ జిలానీలకు పెద్ద పీఠం వేశారని ఆరోపణలు కాంగ్రెస్ పార్టీ సీనియర్లు ఛైర్మన్ ఓకే ! సభ్యుల పదువులు కూడా తగ్గకపోవడంతో పార్టీ పై గుర్రు

కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడినప్పటికీ నామినేటెడ్ల పదవులకు సంబంధించిన కొంత మంది పేర్లు ఇప్పటికే ప్రకటించారు.కానీ మరికొన్ని ఎవ్వరికీ ఇవ్వలా అనే విషయం పై కసరత్తు చేస్తున్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు.దఫాల వారిగా న్యాయం చేస్తున్న, తమకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ద్వితీయ శ్రేణి నాయకులు. మరికొందరైతే పార్టీతో ఎలాంటిగుర్తింపు లేకపోయినా, వారినిపదవులు వరిస్తున్నాయి. గత పదేళ్లుగా ప్రభుత్వం లేక, బిఆర్ఎస్ ప్రభుత్వంతో ఎదురొడి నిల్చువడమే కాకుండా తమ నాయకుడు ఇచ్చిన పిలుపు మేరకు ధర్నాలు,రాస్తారోకోలు, ర్యాలీలు నిర్వహించి పోలీసుల లాఠీలకు కేంద్ర బిందువు అయ్యాము.పదేళ్ల వడిదొడుగుల మధ్య సాగిన మా ప్రయాణానికి పార్టీ పెద్దలు చక్కటి గౌరవం ఇస్తున్నారని పలువురితో తమఆవేదనను వ్యక్తం చేస్తున్నారుమరికొందరు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం పరిధిలో ఉన్న కాంగ్రెస్ నాయకులకు ప్రతి సారిమోసమే జరుగుతుంది.గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో బలపరిచిన అభ్యర్థిని సికింద్రాబాద్ కంటోన్మెంట్ నియోజకవర్గం నుంచి శంకర్ రావుని గెలుపించుకొని వైఎస్ఆర్ కికానుకగా ఇచ్చారు. తరువాత తలరాతలు మారుతాయి అనుకున్నలోపే అస్మదీయులకు పదవులు అప్పజెప్పారు."సేమ్ సీన్ రిపీట్ అయ్యింది నేడు" అంటూ ఓ సీనియర్ నాయకులు ఆవేదన చెందుతున్నారు.ఏదేమైనా స్థానిక ఎమ్మెల్యే శ్రీ గణేష్ సిఫార్సు చేసిన కొంతమంది పేర్లు సరైనవి కావని, బోయిన్ పల్లి ఏఎంసీలో గ్రేన్ మర్చెంట్స్ నుంచి అలాగే కూరగాయల కమిషన్ ఏజెంట్ నుంచి మరొకరికి చోటు కల్పించడం ఆనవాయితీ,వ్యవసాయ చట్టం ప్రకారం నియమ నిబంధనలు వెసులుబాటు కల్పించడం వలన తప్పుపట్టడం లేదని, మిగితా వాళ్లకు వ్యవసాయ చట్టం పై కనీస అవగాహన ఉందా అంటే లేదు ? అదిగాక వ్యవసాయ క్షేత్రంలోని పంటలపై పరిశోధనలు గాని,ఉత్పత్తులు కానీ చేసిన అనుభవం ఉందా అని ప్రశ్నించారు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు రాజు. అసలు ఈ జాబితాలో "ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ఐదుగురు దాకా ఓకే మిగితా వారి పట్ల మా అభ్యంతరాలు. వ్యవసాయ చట్టం 1966,69 ప్రకారం కనీసఅవగాహన లేకపోవడం వల్ల రైతులకు, కమీషన్ ఏజెంట్లకు ఎలాంటి న్యాయం చేస్తారని పలువురు కాంగ్రెస్ నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా జాబితాలో ఉన్న కొందరి పేర్లు తొలగించక పోతే అవసరమైతేన్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు.సోమ దేవేందర్ రెడ్డి విజ్ఞప్తి: బోయిన్ పల్లి ఏఎంసీ పలు విమర్శలకు దారితీస్తున్న విషయం వాస్తవమేనని సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు సోమ దేవేందర్ రెడ్డి పేర్కొన్నారు.గతంలో (20 ఏళ్ల క్రితం) డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ మార్కెటింగ్ ఉన్నత అధికారులకు, రాజకీయ నాయకులకు మా మొర వినండి మహాప్రభో అని మొర పెట్టుకున్న వినే నాథుడే కరువయ్యారు.కానీ ప్రస్తుతం డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కూరగాయల మార్కెట్ యార్డు లో ఏఎంసీ పై స్థానిక ఎమ్మెల్యే,ప్రభుత్వానికి మా విజ్ఞప్తి అంటున్న సోమ దేవేందర్ రెడ్డి.దయచేసి మార్కెట్లో గత నాలుగు దశాబ్దాలుగా కూరగాయల వ్యాపారంలోసాధకబాధకాలు చవి చూసిన




సుదీర్ఘంగా అనుభవం ఉందని,మార్కెట్ పై ఎటువంటి సంబంధం లేని వ్యక్తులు అనుభవం, వ్యవసాయం పై కనీస అవగాహన లేని వారికికమిటీలో చోటు కల్పించడం సరికాదని, ఏదైతే వ్యవసాయ చట్ట ప్రకారం ఆనవాయితీగా వస్తోందో కూరగాయల కమిషన్ ఏజెంట్ల నుంచి ఒకరు, అలాగే గ్రేన్ మర్చెంట్స్ నుంచి మరోకరు తీసుకుంటున్నారో.కమిటిలో తీసుకునే ముందు ఇద్దరు అసోసియేషన్ అధ్యక్షులను ప్రామాణికంగా తీసుకుంటే ఏఎంసీ సమావేశం ఏర్పాటు చేసినప్పుడు మా అనుభవాలు కమిటీ వేదికగా వాణి వినిపిస్తామని సికింద్రాబాద్ వెజిటబుల్ కమీషన్ ఏజెంట్ల అసోసియేషన్ అధ్యక్షుడు తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఇద్దరికీ ప్రాధాన్యత కల్పిస్తే మౌళిక సదుపాయాల కల్పనలో, దీర్ఘకాలిక సమస్యలు తలెత్తకుండా తగు సూచనలు చేస్తామని ఆయన తెలిపారు.కానీ ఏఎంసీ కమిటీ లో అవగాహన లేని వ్యక్తులకు చోటు కల్పించడం పట్ల సోమ కూడా అభ్యంతరాలు వ్యక్తం చేశారు.దేశంలో కాలం చెల్లిన చట్టాలను తీసేసి, నూతన వరవడితో కేంద్రం ముందుకు పోతున్న విషయం గుర్తు చేశారు.అలాగే రాష్ట్రంలో కూడా అనవసరం అన్నదాన్ని పక్కకు పెట్టి కొత్త దానికి శ్రీకారం చుట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# నిజాంపేట్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**- నిధుల కేటాయింపుల్లో దళితులకు తీవ్ర అన్యాయం**

**- దళితులపై వివక్ష చూపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం**

**- బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి డాక్టర్ దాసి నాగరాజు**



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) దళిత ప్రజల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం వివక్ష చూపుతూ తీవ్ర అన్యాయం చేస్తుందని, దళితుల సంక్షేమానికి వ్యతిరేకంగా ప్రభుత్వం పనిచేస్తుందని బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి, మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ డాక్టర్ దాసి నాగరాజు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన వార్షిక బడ్జెట్‌లో ఎస్సీఎస్‌డీఎఫ్ నిధులలో తగ్గుదలను నిరసిస్తూ బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్ బాబు పిలుపు మేరకు మేడ్చల్ అర్బన్ జిల్లా నిజాంపేట్ కార్పొరేషన్‌లోని నిజాంపేట్ హనుమాన్ ఆలయం వద్ద ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రభుత్వ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో పాల్గొన్న ఎస్సీ మోర్చ రాష్ట్ర అధికార ప్రతినిథి డాక్టర్ దాసి నాగరాజు మాట్లాడుతూ ఎస్సీఎస్‌డీఎఫ్ నిధులను రూ. 36,750 కోట్ల నుంచి రూ. 33,150 కోట్లకు 2024 వార్షిక బడ్జెట్‌లో తగ్గించడం దారుణమని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీఎస్‌డీఎఫ్ నిధులను రూ. 3600 కోట్లకు తగ్గించిందని విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికల్లో కేంద్ర ప్రభుత్వంపై, ప్రధాని నరేంద్ర మోడీపై రాజ్యాంగాన్ని మారుస్తాడని, రిజర్వేషన్లు తొలగిస్తాడని విషం చిమ్మిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేడు దళితులని ఓటు బ్యాంకు కోసం వాడుకుని నిలువునా మోసం చేశారని దుయ్యబట్టారు. ఒకటి కాదు రెండు కాదు ఏకంగా రూ. 3600 కోట్ల రూపాయలను చట్ట బద్దంగా దళితులకు కేటాయించాల్సిన నిధులకు కోత పెట్టిన నేపథ్యంలో దళితుల పక్షాన రాష్ట్ర ఎస్సీ మోర్చా తీవ్రంగా ఖండిస్తుందని, వెంటనే రూ. 50000 కోట్లు ఎస్సీఎస్‌డీఎఫ్ నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో అంబేద్కర్ అభయస్తం ద్వారా రూ. 12 లక్షలు ప్రతి కుటుంబానికి ఇస్తానని మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి ఆ డబ్బులు ఎప్పుడు ఇస్తారో దళిత సమాజానికి చెప్పాలన్నారు. ఈ బడ్జెట్‌లో కోత పెట్టడం ద్వారా ప్రభుత్వం దళిత వ్యతిరేకి అని తేలిపోయిందని, రాబోయే రోజుల్లో దళితుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం పనిచేయకుంటే దళితుల ఆగ్రహానికి గురికాక తప్పదని ప్రభుత్వాన్ని దాసి నాగరాజు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ శేఖర్ యాదవ్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నారెడ్డి, నిజాంపేట్ అధ్యక్షులు బిక్షపతి యాదవ్, పార్లమెంట్ కో-కన్వీనర్ డాక్టర్ రాజు, మీడియా సెల్ కో-కన్వీనర్ సుమన్‌రావు, జిల్లా కార్యదర్శి చంద్రమౌళి, మున్సిపల్ కన్వీనర్ సుబ్బారావు, జిల్లా అధికార ప్రతినిధి రచ్చ చక్రధర్, జిల్లా బిల్డర్ సెల్ కన్వీనర్ పద్మ ప్రసాద్, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ శేషారావు, జిల్లా నాయకులు ముఖేష్, స్వామి, సైదులు, కొంకి రాము, కౌశిక్ నాయుడు, నిజాంపేట్ ప్రధాన కార్యదర్శులు సచిన్, శ్రీనివాస్ గుప్తా, నిజాంపేట్ బీజేవైఎం నాయకులు నరసింహారెడ్డి, కారుణ్య వెల్ఫేర్ సొసైటీ వాలంటీర్లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ పేదలకు పెద్ద అండ

**-బాధితులకు సీఎంఆర్ఎఫ్ ఎల్వోసీ అందజేసిన ఎమ్మెల్యే గాంధీ**

శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు వరం లాంటిదని శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి జోన్ పరిధిలోని పలువురు వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ.24 లక్షల రూపాయల ఆర్థిక సాయాన్ని శుక్రవారం ఎమ్మెల్యే నివాసంలో లబ్ధిదారులకు చెక్కు రూపేణా నగదును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు.అలాగే ముఖ్యమంత్రి సహాయ నిధి నిరంతరం సేవలను అందిస్తూ ఆపదలో ఉన్న వారికి ఆపన్న హస్తంలా ఆదుకుంటున్నదని పేర్కొన్నారు. అనారోగ్యంకు గురై ఆర్థిక స్తోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు , అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.

ఈ మేరకు వైద్య చికిత్సకు సహకారం అందించిన ఎమ్మెల్యే గాంధీకి లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు బాధితులు తదితరులు పాల్గొన్నారు.



## తక్కువ ధరకే నాణ్యమైన బియ్యం, కందిపప్పు

**- పౌర సరఫరాలశాఖ ప్రత్యేక కౌంటర్**



పోలవరం (ప్రశ్న న్యూస్) పౌరసరఫరాల శాఖ ఆదేశాలతో పోలవరంలోని మసీదు సెంటర్ చోడిశెట్టి దుకాణం వద్ద ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన తాసిల్దార్ ప్రసాద్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సరసమైన ధరలలో నాణ్యమైన బియ్యం కందిపప్పును ప్రత్యేక కౌంటర్ ద్వారా విక్రయిస్తున్నట్లు తెలిపారు.బహిరంగ మార్కెట్ లో రు.181



ధర ఉన్న కందిపప్పును రు.160 లకు, అదేవిధంగా సోనా మసూరి స్టీమ్ రైస్ బహిరంగ మార్కెట్ లో రూ.55.85 ఉండగా కిలో రు.49లకు, సోనా మసూరి పచ్చి బియ్యం రు.52.40 నుంచి రూ.48 లకు తగ్గించి అమ్మటానికి చర్యలు తీసుకున్నామన్నారు. పోలవరం మండలంలోని ప్రత్యేక కౌంటర్ ద్వారా అందించే నాణ్యమైన కందిపప్పు బియ్యం ను ప్రజలందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు గునపర్తి చిన్ని, జనసేన పార్టీ సీనియర్ నాయకులు కోణతాల ప్రసాద్, కరిబండి నాగరాజు, కుడిదాల శ్రీను, గ్రంధి బాలకృష్ణ, కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## భాగ్యలక్ష్మి అమ్మవారి బోనాలకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని ఆహ్వానించిన అధికారులు



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) భాగ్యలక్ష్మి అమ్మవారి దేవాలయ ధర్మకర్తలు/దేవాదాయశాఖ అధికారులు శుక్రవారం నాడు రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీశాఖా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ని వారి నివాసంలో కలిసి బోనాల ఉత్సవానికి ఆహ్వానించారు. బోనాల ఉత్సవ ఏర్పాట్లపై మంత్రి ఆరా తీశారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా పటిష్టమైన ఏర్పాట్లు చేయాలని సూచించారు. భాగ్యలక్ష్మి అమ్మవారి బోనాలకు హైదరాబాద్ వ్యాప్తంగా భక్తులు హాజరవుతారని ఎక్కడా పొరపాట్లకు తావులేకుండా చూడాలని ఆదేశించారు. ఈ నెల 28వ తేదీన భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయంలో రాష్ట్రప్రభుత్వం అధికారికంగా నిర్వహించే బోనాల కార్యక్రమంలో మంత్రికోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై రాష్ట్ర ప్రభుత్వం తరఫున అమ్మవారికి పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తారు. ఈ కార్యక్రమంలో దేవాదాయశాఖ అసిస్టెంట్ కమీషనర్ బాలాజీతో పాటు ఆలయ ట్రస్టీ కుమారి శశికళ, సూర్యప్రకాశ్, జానకి శరణ్, సచిన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మ ఆదర్శ పాఠశాల లు తానికి చేసిన ప్రత్యేక అధికారి



ధర్పల్లి(ప్రశ్న న్యూస్) నిజామాబాద్ జిల్లా దర్పల్లి మండల కేంద్రంలోని ప్రత్యేక అధికారి డివిజనల్ పంచాయతి అధికారి శ్రీనివాస్.రామడుగు, మైలారం, కేశారం గ్రామములో జరుగుతున్న అమ్మ ఆదర్శ పాఠశాల మౌళిక సదుపాయాల పనులు, మధ్యాహ్న భోజన పథకం,తనిఖీ చేసినారు.గోవిందపల్లి గ్రామమును సిరికొండ,దర్పల్లి మండలముల మెడికల్ ఆఫీసర్ అరవింద్ టీంతో కలిసి ఫ్రైడే డ్రైడే పనులు పరిశీలించారు.మండల ప్రజా పరిషద్ కార్యాలయములో గ్రామ ప్రత్యేక అధికారులు,పంచాయతి కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది లతో వారంతపు సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాదులు, త్రాగునీరు, వనమహోత్సవం మొదలగు అంశాలపై చర్చించారు.ఈ సమావేశములో ఎంపీడీవో, మెడికల్ ఆఫీసర్, గ్రామ ప్రత్యేక అధికారులు రవీందర్, దామోదర్, రాంప్రసాద్, ఐకేపీ ఏపీఎం సునీత, ఏ పి ఓ వినోద పాల్గొన్నారు.

# ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా నిలిచింది

## - శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ప్రధాన రహదారులతో పాటు కాలనీలలో అంతర్గత రహదారులు సైతం పరిశుభ్రతకు నెలవుగా నిలవాలని శేరిలింగంపల్లి జోనల్ కమీషనర్ ఉపేందర్‌రెడ్డి పేర్కొన్నారు. ముక్కు మూసుకోవాల్సిన పరిస్థితుల నుంచి ముక్కున వేలేసుకునేంత శుభ్రంగా అందంగా రహదారులను తీర్చిదిద్దాలని ఇందుకు క్షేత్రస్థాయిలో చేపట్టే పారిశుద్ధ్య చర్యలే అత్యంత ప్రధానమన్నారు. శేరిలింగంపల్లి జోన్ పరిధిలో జడ్సీ ఉపేందర్‌రెడ్డి శుక్రవారం పర్యటించారు. ఈసందర్భంగా గచ్చిబౌలిలోని ప్రధాన రహదారిపై మూడు కిలో మీటర్ల మేర నడకతో పరిశుభ్రత చర్యలను పరిశీలించారు. అనంతరం శిల్ప లేఔట్ ఫ్లై ఓవర్‌పై పారిశుద్ధ్య పనులతో పాటు గచ్చిబౌలి, బయో డైవర్సిటీ కూడళ్లను జడ్సీ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఐటీ పరిశ్రమలకు శేరిలింగంపల్లి జోన్ వేదికగా ఉందన్న స్థాయిలోనే రహదారుల నిర్వహణ జరగాలని, క్షేత్రస్థాయి సిబ్బంది చేపట్టే చర్యలే ఇందుకు ప్రధానమన్నారు. స్వీపింగ్ అనంతరం వెంటనే చెత్త కుప్పలు తొలగించాలని, ఫ్లై ఓవర్‌లపై మట్టి ఇసుక ఇతర వ్యర్థాలు లేకుండా పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జడ్సీ ఆదేశించారు. డీసీ స్థాయి నుంచి కింది స్థాయి వరకు అధికారులు క్షేత్రస్థాయిలో పారిశుద్ధ్య పనులను పకడ్బందీగా పర్యవేక్షించాలని, లోటు పాట్లను సవరించుకుంటూ చక్కని పరిసరాలు నెలకొనేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీ రజనీకాంత్ రెడ్డి, వైద్యాధికారి డాక్టర్ నగేష్ ఉన్నారు. ఎస్ఈ శంకర్, ఈఈలు, డీఈలు, బయో డైవర్సిటీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యంగా ఉంటేనే ఆ ఇల్లు బాగుంటుంది

## - మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలి.. - జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్** రామడుగు మండలం వెధిరలో శుక్రవారం సభకు హాజరు మహిళలు ఆరోగ్యానికి ప్రాధాన్యం ఇవ్వాలని, బాగుంటేనే ఆ ఇల్లు బాగుంటుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. శుక్రవారం రామడుగు మండలం వెదిర గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన శుక్రవారం సభకు జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారానికి ప్రతి శుక్రవారం అంగన్వాడీ కేంద్రాల్లో శు క్రవారం సభ నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. శుక్రవారం సభను మహిళలంతా వినియోగించుకోవాలని, ఏ సమస్య ఉన్నా అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. గర్భిణీలు, మహిళలు ఆరోగ్య సమస్యలతో పాటు ఇతర సమస్యలపై చర్చించే అవకాశం ఉంటుందని తెలిపారు. కష్ట సుఖాలను ఒకరికొకరు చెప్పుకునే అవకాశం ఉందని, దీంతో మానసిక ఉల్లాసం కలుగుతుందని పేర్కొన్నారు. శుక్రవారం సభకు స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, వైద్యులు, మిగతా సిబ్బంది అందరూ హాజరవుతారని చెప్పారు. మహిళలు ప్రతిరోజు పోషకాహారాన్ని తీసుకోవాలని, ప్రతి నెలకు ఒకసారి ప్రభుత్వాసుపత్రు లకు వెళ్లి చెక్ అప్ చేయించుకో వాలని సూచించారు. ఆరోగ్యం పై నిర్లక్ష్యంగా ఉండవద్దని, మహిళలు బాగుంటేనే ఆ ఇల్లు చక్కగా ఉంటుందని పేర్కొన్నారు. మహిళలకు అన్ని వైద్య పరీక్షల నిర్వహించాలి. ఆరోగ్య మహిళ కార్యక్రమం కింద ప్రతి మంగళవారం ఆరోగ్య కేంద్రాల్లో మహిళలందరికీ అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అధికారులను ఆదేశించారు. ప్రయోగాత్మకంగా ఈ




కార్యక్రమాన్ని చేపట్టాలని, మహిళలందరూ కవర్ అయ్యేలా చూడాలని సూచించారు. బీపీ, షుగర్, థైరాయిడ్, హిమోగ్లోబిన్, తదితర వైద్య పరీక్షలు లతోపాటు అవసరమైన స్కానింగ్ లు చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రిల్లో వీటిని ఉచితంగానే చేస్తారని చెప్పారు. అనవసరంగా ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి డబ్బులు వృధా చేసుకోవద్దని సూచించారు. ప్రభుత్వం ప్రవేట్ కు దీటుగా ప్రభుత్వాసుపత్రిల్లో అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చిందని, వీటిని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. హిమోగ్లోబిన్ పెరిగేందుకు మంచి పోషకాహారం తీసుకోవాలని మహిళలకు సూచించారు. ప్రతి విషయంపై ఎక్కువగా ఆలోచిస్తే లేనిపోని ఆరోగ్యపరమైన సమస్యలు వస్తాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అసిస్టెంట్ కలెక్టర్ అజయ్ యాదవ్, డిఆర్డిఓ శ్రీధర్, బీసీడీవో అనిల్ ప్రకాష్, జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా వైద్యాధికారి సుజాత, తహసిల్దార్ భాస్కర్, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పిస్తూ విద్యార్థుల తో ర్యాలీ



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) మీర్పేట్ లో కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా వీరమరణం పొందిన జవాన్లకు నివాళులు అర్పిస్తూ తెలంగాణ బీజేవైఎం అవుట్ రిచ్ సెల్ రాష్ట్ర కన్వీనర్ కట్కోజు విక్రమ్ ఆధ్వర్యంలో విద్యార్థులతో మీర్పేట్ లో భారీ ర్యాలీ తీయడం జరిగింది. కట్కోజు విక్రమ్ మాట్లాడుతూ విద్యార్థులలో యువతలో దేశభక్తిని పెంపొందించడం కార్గిల్ అమరవీరుల త్యాగాన్ని, సాహసాన్ని ముందు తరాలకు తెలియజేయడమే ఈ ర్యాలీ యొక్క ముఖ్య ఉద్దేశమని విద్యార్థులు ఏ రంగంలో ఉన్నా కూడా సైనికులను ఆదర్శంగా తీసుకొని ఒడిదొడుకులను తట్టుకొని మరణాన్ని సైతం లెక్కచేయకుండా లక్ష్యసాధనలో ఉన్నప్పుడే విజయం సాధిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను మరియు కృష్ణవేణి టాలెంట్ స్కూల్ యాజమాన్యాన్ని విక్రమ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో కూరాకుల అభిషేక్ ప్రవీణ్ అనిల్, భీమ్ విష్ణు, అఫ్రిద్ పలువురు బీజేవైఎం నాయకులు పాల్గొన్నారు.

# ఆయిల్ ఫాం సాగు అత్యంత లాభదాయకమైనది

## - జిల్లా కలెక్టర్ ఎం. మను చౌదరి

**సిద్దిపేట** శుక్రవారం సమీకృత జిల్లా కార్యలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లాలోని ఆయిల్ ఫెడ్, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ మను చౌదరి సమావేశం నిర్వహించారు. ముందుగా జిల్లా ఉద్యానవన శాఖ అధికారి జిల్లాలో ఇప్పటి వరకు 11,373 ఎకరాల్లో ఆయిల్ ఫాం సాగవుతుందని అలాగే 2024-25సంవత్సరానికి గాను 4000ఎకరాల లక్ష్యం పెట్టుకొని ఈ సంవత్సరం 2816ఎకరాలు రిజిస్ట్రేషన్ పూర్తి, 1019ఎకరాల లో అడ్మినిస్ట్రేటివ్ సాంక్షన్ అయి 268ఎకరాల్లో మొక్కలు పెట్టడం జరిగిందని పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలిపారు. ఈ సమావేశం లో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ ఫాం సాగు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుందని జిల్లాకు ఇచ్చిన 4000ఎకరాల లక్షాన్ని తప్పనిసరిగా పూర్తి చెయ్యాలి. అలాగే ఆయిల్ పాం కర్మాగారం సైతం వచ్చే ఏడాది మార్చి నెల లోపూ పూర్తి అవుతుందని అన్నారు. క్షేత్ర స్థాయులో అధికారులు రైతుల ఇంటికి వెళ్ళి ఆయిల్ పాం వల్ల కలిగే లాభాలు తెలుపి ప్రేరణ కల్పించాలి. గ్రామాల్లో అయిల్ ఫాం సాగు గుర్చి పెద్ద ఎత్తున ప్రచారం చెయ్యాలి. రైతులకు ఆయిల్ ఫాం గుర్చి వివరంగా తెలియడం కోసం ఇది వరకు ఆయిల్ ఫాం పంట వేసి లాభాలను ఆర్జించిన రైతులను మరియు ఆయా పంటలను క్షేత్ర స్థాయులో విక్షించేందుకు చర్యలు తీసుకోవాలని అదికారులకు తెలిపారు. ఆయిల్ పాం సాగులో



దశలు రైతులను ఎంపిక చెయ్యడం, డిడి కలెక్షన్లు, మార్కింగ్, డ్రిప్ ఫిట్టింగ్, మొక్కలు పెట్టడం అనే పక్రియను వెంటవెంటనే పూర్తి చెయ్యాలి. మీ మండలాలోని పనిలో వెనకబడిన క్లస్టర్ల ను రోజువారీ పర్యవేక్షణ చేసి ఆయా క్లస్టర్ లలో రైతులతో వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు మీటింగ్ లు పెట్టాలి. పెద్ద భూస్వాములనే కాకుండా చిన్న, సన్న కారు రైతులను కూడా ఆయిల్ ఫాం వైపు మళ్ళించాలి. ప్రోగ్రేస్ తక్కువ ఉన్న క్లస్టర్ లలో ఈ సీజన్ పంట పూర్తైన తర్వాత రైతులను గుర్తించాలి. ఆయుల్ పాం వేసే రైతుల భూముల్లో సమస్యలు ఎదురైతే ఆయా మండల తహసిల్దార్ కి తెలిపి పరిష్కరించుకోవాలి. అలాగే విద్యుత్ సమస్యలు ఎదురైతే విద్యుత్ శాఖ అదికారులకు తెలపాలని సూచించారు. వ్యవసాయ శాఖ, ఉద్యాన వన శాఖ, ఆయిల్ ప్రేడ్ కార్పొరేషన్ అధికారులు అందరు సమన్వయంతో 100% పూర్తి లక్ష్యాన్ని చేరేవిధంగా పని చేయ్యాలని అదికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మహేష్, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సువర్ణ, ఆయిల్ ఫెడ్ కన్సల్టెన్సీ అధికారి రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో గంజాయి తాగేవారు తస్మాత్ జాగ్రత్త

## - జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకు గంజాయి కిట్లు అందుబాటులోకి

## - జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**రాజన్న సిరిసిల్ల** గంజాయి తాగే వారిని పట్టుకునేందుకు జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్లకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి వచ్చాయని ప్రతి పోలీస్ స్టేషన్ లలో రోజు డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే గంజాయి టెస్ట్ నిర్వహించి వాటికి బానిసై తాగే వారిని పట్టుకోవడం జరుగుతుందన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో అదనపు ఎస్పీ, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ, సిరిసిల్ల టౌన్ సిఐ లతో కలసి గంజాయి కిట్ల ఆవిష్కరించిన జిల్లా ఎస్పీజిల్లాలో గంజాయి కిట్ల సహాయంతో పరీక్షలు నిర్వహించి గంజాయి సేవించినవారు మరియు వారికి సరఫరా చేసిన 8 మందిపై కేసులు నమోదు చేసి 390 గ్రాముల గంజాయి, 5 గంజాయి సిగరెట్లు స్వాధీనం చేయడం జరిగిందని, గంజాయికి అలవాటు పడి తాగేవారు తస్మాత్ జాగ్రత్తగా ఉండలని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి రహిత జిల్లాగా మార్చడాని జిల్లా పోలీస్ విన్నూత కార్యక్రమలు చేపడుతూ ప్రజల్లో అవగాహన కల్పింస్తుదని, జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై స్పెషల్ డ్రైవ్ లు, నార్కోటిక్ జగిలాలతో తనిఖీలు చేపడుతూ గంజాయి రవాణాపై ఉక్కుపాదం మోపడం జరుగుతుదన్నారు. గంజాయి మత్తు పదార్థాలను అక్రమ రవాణాకు చెక్ పెడుతూ గంజాయిని పట్టుకుంటున్నారే గాని వాటిని సేవించే వారిని గుర్తించడం కష్టంగా మారిందని, ఈ నేపథ్యంలో తెలంగాణ పోలీస్ గంజాయి తాగే వారిని గుర్తించడానికి అన్ని పోలీస్ స్టేషన్లలోకి గంజాయి టెస్ట్ కిట్లు అందుబాటులోకి తీసుకవచ్చాయని డ్రంక్ అండ్ డ్రైవ్ తరహాలోనే, గంజాయి టెస్ట్ లు నిర్వహించి వాటికి బానిసైన వారిని పట్టుకోవడం జరుగుతుదన్నారు. జిల్లాలో గంజాయి సేవించేవారు ఇకనుంచి పోలీసుల చేతిలో తప్పించుకోలేరని హెచ్చరించారు. జిల్లాలో గంజాయి కిట్ల సహాయంతో గతంలో గంజాయి కేసులల్లో నిందుతులుగా ఉన్న వారు వారి ప్రవర్తనలో మార్పు వచ్చిందా లేదా అనే నేపథ్యంలో, అనుమాస్పదంగా తిరుగుతు కనపడిన వారిని సిరిసిల్ల, ఇల్లంతకుంట, ఎల్లారెడ్డిపేట్, గంభీరవుపేట్ పోలీస్ స్టేషన్లలో గంజాయి కిట్స్ తో పరీక్షలు నిర్వహించగా పాజిటివ్ వచ్చిన వారిని మరియు వారికి గంజాయి సరఫరా చేసిన వారిని 08 మందిని అదుపులోకి తీసుకొని వారి వద్ద 390 గ్రాముల గంజాయి, 05 గంజాయి సిగరెట్లు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

# ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించిన సర్పంచ్ సలహాదారులు ప్రతాప్ యాదవ్

**తుగ్గలి** మండలం పరిధిలోనీ గల బొందిమడుగుల గ్రామంలో స్థానికంగా ఉన్నటువంటి గ్రామ సచివాలయం కార్యాలయంలో గ్రామ సర్పంచ్ గౌరవ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ ఆధ్వర్యంలో సచివాలయం సిబ్బంది సమక్షంలో శుక్రవారం రోజున ఆధార్ నమోదు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్బంగా గౌరవ సర్పంచ్ సలహాదారులు ఎస్.ప్రతాప్ యాదవ్ మాట్లాడుతూ బొందిమడుగుల గ్రామ పంచాయతీ పరిధిలో ఉన్న పలు గ్రామాలలోని ప్రజలు సచివాలయంలోని ఆధార్ సేవలను వినియోగించుకోవాలని తెలియజేశారు. ఆధార్ నమోదు కేంద్రం ద్వారా ఆధార్ కార్డులోని గల సరి చేసుకోవచ్చుని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రామాంజినేయులు, హుసేన్, లక్ష్మి, నారాయణ, సుబ్బరాయుడు, సుదర్శన్, నడిపి హుసేన్, దుబ్బ కాశిం, వడ్డే వెంకటేష్, నేసే నాగేష్, మహమ్మద్, వడ్డే పులికొండ మరియు తదితరులు పాల్గొన్నారు.

# హామీలు ఆమలు చేయాలని బడ్జెట్ పెట్టడం లేదు

**విజయవాడ :** ఆంధ్రప్రదేశ్‌లో భయానక వాతావరణం ఉందని వైసీపీ అధినేత జగన్ ఆరోపించారు. బడ్జెట్ పెట్టకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. ఎక్కడ ఎన్నికల హామీలు అమలు చేయాల్సి వస్తుందో అని చంద్రబాబు భయపడుతున్నారని విమర్శించారు. ప్రజలు ప్రశ్నించకుండా ఉండేందుకు ప్రత్యర్థులను బెదిరిస్తున్నారని అన్నారు. అందులో మీడియాను కూడా వాడుకుంటున్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రం ఎటు వైపు వెళ్తుందో అందరూ ఆలోచించాలని మాజీ సీఎం జగన్ పిలుపునిచ్చారు. గత 52 రోజులుగా రాష్ట్రంలో జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, ఆస్తులు ధ్వంసం చూస్తుంటే పురోగతి వైపు వెళ్తుందా?.. రివర్స్‌లో వెళ్తోందా అనే అనుమానం కలుగుతుంది అన్నారు. ప్రశ్నించే వాళ్లు లేకుండా ఉండేలా పాలన సాగుతోందని ఆరోపించారు. పోలీసులు ప్రేక్షక పాత్ర పోషిస్తున్నారని అభిప్రాయపడ్డారు. హామీలపై ప్రజలు నిలదీస్తారని భావించే బడ్జెట్ కూడా పెట్టలేని అధ్వానమైన స్థితిలో చంద్రబాబు ప్రభుత్వం ఉందన్నారు జగన్. పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టే ధైర్యం చంద్రబాబుకు లేదని... మోసపూరిత హామీలకు కేటాయింపులను ప్రశ్నిస్తారని భయపడుతున్నారని అన్నారు. 14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయిని ఇప్పటి వరకు ప్రచారం చేసిన చంద్రబాబు గవర్నర్ ప్రసంగంలో 10 లక్షల కోట్ల అప్పులు చూపించారని జగన్ వివరించారు. ఇప్పుడు శ్వేత పత్రాలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది జూన్ వరకు ఏపీ తీసుకున్న అప్పులు రూ.5 లక్షల 18 వేల కోట్లు మాత్రమేనని వివరించారు. 2014 నుంచి ఐదేళ్ల వరకు చంద్రబాబు హయాంలో 21.63 శాతం వడ్డీతో అప్పులు చేశారని జగన్ వివరించారు. వైసీపీ హయాంలో కేవలం 12.63 శాతం మాత్రమే అప్పులు చేశామన్నారు. తమ హయాంలో జరిగిన ఆర్థిక విధానాలను కేంద్ర ఎకనామిక్ సర్వే ప్రశంసించిందన్నారు. 2 లక్షల 72 వేల కోట్ల అప్పుతో 2019లో చంద్రబాబు తమకు ప్రభుత్వాన్ని అప్పగించారని తెలిపారు జగన్. ఇప్పుడు అది ఐదు లక్షల 18 వేల కోట్లకు చేరిందని గుర్తు చేశారు. మిగతా అప్పులు అంటే గ్యారంటీలు, విద్యుత్ ఒప్పందాలు, కలిపినా ఏడున్న లక్షల వరకు ఉంటుందని అన్నారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం అప్పులు 14 లక్షల కోట్లకు చేరిందని ప్రచారం చేశారని... గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్దాలు చెప్పించారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చేసరికి ఖజానాలో కేవలం వందల కోట్లు మాత్రమే ఉందని గుర్తు చేశారు. మధ్యలో కరోనా లాంటి ఇబ్బందులు వచ్చినా మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. డీబీటీ ద్వారా రూ.2.71 లక్షల కోట్లు ప్రజలకు చేరవేశామని తెలిపారు. లెక్కచూసిన తర్వాత ఎవరు ఆర్థికంగా ధ్వంసం చేశారో అర్థం చేసుకోవాలన్నారు. వీటిని సభలో చెప్పాల్సి ఉంటుందనే చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదన్నారు.

గవర్నర్ కూడా ఆర్థిక శాఖను పిలిచి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు గవర్నర్‌కు లేఖ కూడా రాస్తామన్నారు జగన్ కొత్త నినాదం జగన్ ఉండి ఉంటే పీలో ఏర్పడిన కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటానికి వైసీపీ శ్రేణులను జగన్ సిద్ధం చేశారు. కూటమి ఇచ్చిన హామీలను గుర్తు చేస్తూ గతంలో ఇచ్చిన పథకాలను గుర్తు చేస్తూ ప్రజల్లోకి వెళ్లేలా ప్లాన్ చేశారు. దీని కోసం జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని తీసుకొచ్చారు. తమ హయాంలో చేసిన పథకాలను వివరించారు. హామీలను అమలు చేసే ఉద్దేశం లేకపోవడంతోనే శ్వేతపత్రం అని ఆర్థిక విధ్వంసం అంటూ కబుర్లు చెబుతున్నారని ఆరోపించారు జగన్. ప్రభుత్వం ఏర్పడి రెండు నెలలు అవుతుందని ఇప్పటి వరకు పథకాలకు సంబంధించిన అప్‌డేట్ ఇవ్వడం లేదన్నారు. పథకాలు అమలు కావడం లేదనే విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు వైసీపీ హయాంలో అమలు చేసిన పథకాలు గుర్తు చేస్తున్నారు. జగన్ ఉండి ఉంటే అనే నినాదాన్ని అందుకున్నారు. ఇప్పుడు అధికారంలో జగన్ ఉండి ఉంటే చాలా పథకాలు ప్రజలకు అందేవని బలంగా తీసుకెళ్లనున్నారు. ఇదే విషయం ప్రెస్‌మీట్లో జగన్ వివరించారు.

# సైనికుల త్యాగాలు అజరామరం

**న్యూఢిల్లీ :** భారత్-పాకిస్థాన్ మధ్య 60 రోజుల పాటు కార్గిల్ యుద్ధం జరిగింది. పాకిస్థాన్ సైన్యం రహస్యంగా కార్గిల్ కొండలను అధిరోహించింది. భారత భూభాగంలోని 15 వేల అడుగుల ఎత్తైన కార్గిల్ శిఖరాలను పాక్ సైనికులు స్వాధీనం చేసుకున్నారు. కానీ భారత సైనికులు, అలుపెరగని ధైర్యాన్ని ప్రదర్శించి, పాక్ సైనికుల ఆక్రమణ నుండి కార్గిల్‌ను విడిపించారు. మాతృ భూమి రక్షణ కోసం జరిగిన కార్గిల్ యుద్ధంలో 500 మందికి పైగా ధీరులు అమరులయ్యారు. భారత సైనికుల జ్ఞాపకార్థం ఇక్కడ స్మారక చిహ్నం నిర్మించడం జరిగింది. కార్గిల్ విజయ్ దివస్ పురస్కరించుకుని అమరవీరులకు నివాళులర్పించారు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ. 1999వ సంవత్సరంలో ఇదే రోజున భారత సైన్యానికి చెందిన వీర సైనికులు పాకిస్థాన్‌పై విజయం సాధించారు.

ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా వేదిక ఎక్స్ ద్వారా పేర్కొన్నారు. “ఈరోజు కార్గిల్‌విజయ్‌కి 25సంవత్సరాలు పూర్తయ్యాయి. ఇది భారతదేశ చరిత్రలో నిర్ణయాత్మక ఘట్టం. పాకిస్తాన్ సైనికులు భారత భూభాగంలోకి లోతుగా చొరబడ్డారు, దీంతో భారత్ ఆపరేషన్ విజయ్‌ను ప్రారంభించింది. భారత సైన్యం భీకర పోరాటాలు చేసింది. ప్రతి అంగుళం భూమిని తిరిగి స్వాధీనం చేసుకుంది. మన దేశ సమగ్రతను కాపాడింది. అటువంటి యుద్ధభూమి టైగర్ హిల్, ఇది యుద్ధం అత్యంత తీవ్రమైన పోరాటాన్ని చూసే వ్యూహాత్మక వాన్టేజ్ పాయింట్. జూలై 4, 1999న, కనికరంలేని, రక్తపాత యుద్ధం తర్వాత, టైగర్ హిల్‌పై భారత బలగాలు త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు. ఈ విజయం జూలై 26, 1999న భారత భూభాగం నుండి పాకిస్తాన్ చొరబాటుదారులను తుదముట్టించడానికి మార్గం సుగమం చేసింది. కార్గిల్ యుద్ధం ముగుస్తున్న తరుణంలో, సైనికులు వారికి మద్దతుగా నిలిచిన నాయకుల అచంచలమైన స్ఫూర్తికి సంబంధించిన మరో గాథ లిఖించబడుతోంది.” అంటూ ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కార్గిల్ యుద్ధంలో అమరులైన భారత సైనికుల జ్ఞాపకార్థం ఇక్కడ స్మారక చిహ్నం నిర్మించారు. ఇది భారత సైనికులకు అంకితం చేశారు. ఇక్కడ అమర కాంతి వనంతోపాటు వీరోచిత పోరాటం చేసిన సైనికుల జీవిత గాథలు, శాసనాలు, వారి విగ్రహాలను ఏర్పాటు చేశారు.

# పొంగిపోర్లుతున్న శ్రీశైలం రిజర్వాయర్

**కర్నూలు :** శ్రీశైలం రిజర్వాయర్‌కి భారీ ఎత్తున వరద నీరు వచ్చి చేరుతోంది. కృష్ణానది ఎగువ ప్రాంతాలలో భారీ వర్షాల కారణంగా ఈ పరిస్థితి నెలకొంది. ఏపీతోపాటూ రెండు తెలుగు రాష్ట్రాల్లో వరదనీరు వచ్చి చేరుతోంది.

గడిచిన వారం, 10రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయి. ఇప్పటికే ఆల్మట్టి నారాయణపూర్ జూరాల ప్రాజెక్టులు నిండిపోయి.. శ్రీశైలానికి నీటిని విడుదల చేస్తున్నారు. ఇప్పటికే శ్రీశైలం రిజర్వాయర్ 100 టిఎంసిల మైలురాయిని దాటింది. 215 టీఎంసీలకుగాను ఇప్పటికే వంద టీఎంసీలు చేరడం, వరద నీరు కారణంగా రోజుకు 20 టీఎంసీలు వరకు వరదనీరు వచ్చి చేరుతోంది. మరోవారం రోజుల్లో రిజర్వాయర్ నిండటం ఖాయంగా కనిపిస్తోంది. అటు తుంగభద్ర డ్యామ్ 28 గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఆర్డీఎస్ దగ్గర తుంగభద్ర ఉధృతంగా ప్రవహిస్తోంది. రెండు రోజుల్లో కర్నూలు మీదుగా శ్రీశైలం చేరనుంది. అటు కృష్ణ, ఇటు తుంగభద్ర నదుల వరద ప్రవాహం శ్రీశైలం చేరుతుండటంతో తాగు, సాగు, విద్యుత్ కష్టాలు తీరుతాయని భావిస్తున్నారు రైతులు.

# మళ్లీ నిరాశే

సిసోడియా జ్యుడీషియల్ కస్టడీని సైతం పొడిగించింది. రౌస్ అవెన్యూ కోర్టు ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ దాఖలు చేసిన మనీ లాండరింగ్ కేసులో వారికి ఈ నెల 31 వరకు రిమాండ్‌ను పొడిగించింది. మరోవైపు సీబీఐ పిటిషన్ దాఖలు చేసిన కేసులో వాదనలు విన్న కోర్టు ఆగస్టు 8 వరకు రిమాండ్ పొడిగిస్తూ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. తీహార్ జైలు నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కేజ్రీవాల్, మనీశ్ సిసోడియా, కవితను జైలు అధికారులు కోర్టు ఎదుట హాజరుపరిచారు.సీబీఐ కేసులో డీఫాల్ట్ బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత వేసిన పిటిషన్ పై జులై 22న రౌస్ అవెన్యూ కోర్టు విచారణ చేపట్టింది. తదుపరి విచారణను ఆగస్టు 5కి వాయిదా వేసింది. విచారణలో భాగంగా కవితపై సీబీఐ వేసిన ఛార్జిషీట్‌ను కోర్టు పరిగణనలోకి తీసుకుంది. జులై 26న కవితను వర్చువల్‌గా కోర్టులో హాజరుపర్చాలని సీబీఐని ఆదేశించగా ఈ రోజు కవితను హాజరు పరిచారు. కవిత సహా మరో నలుగురి పాత్రపై జూన్ 7న సీబీఐ ఛార్జిషీట్ దాఖలు చేసింది. కాగా కేసీఆర్ మొదటి సారిగా కవిత అరెస్ట్ పై గురువారం స్పందించారు. కుట్ర చేసి తన కూతురిని అరెస్ట్ చేశారని.. దీనిపై సరైన సమయంలో స్పందిస్తా అని పేర్కొన్నారు. మరోవైపు మీ కూతురు తప్పు చేయకపోతే ఇన్ని రోజులు జైలులో ఎందుకుంటుందని బీజేపీ, కాంగ్రెస్ నేతలు ప్రశ్నిస్తున్నారు. కాగా ఎమ్మెల్సీ కవిత జైలుకు వెళ్లి 100 రోజులు దాటిపోయింది. కొద్ది రోజుల క్రితం ఆమె స్వల్ప అస్వస్థకు గురైతే ఆస్పత్రిలో చికిత్స చేయించి జైలుకు తరలించారు.

# దసరాకే సర్పంచ్ ఎన్నికలు

సీతక్క, పొన్నం ప్రభాకర్‌తో కలిసి సమీక్షించారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్ నెలలో సర్పంచ్ ఎన్నికలు నిర్వహించనున్నట్టు సీఎం రేవంత్ రెడ్డి తెలిపినట్టు సమాచారం. అయితే ఇప్పటికే సర్పంచుల పదవీకాలం ముగిసి ఆరు నెలలు కావస్తున్న నేపథ్యంలో రిజర్వేషన్లలో ఎలాంటి మార్పు లేకుండా గత రిజర్వేషన్లలే కొనసాగించాలని నిర్ణయించినట్టు తెలుస్తోంది. కొత్త ఓటరు జాబితాను ఆగస్టు మొదటివారంలోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలిచ్చారు. ఓటరు జాబితా పూర్తయిన వెంటనే నిర్దిష్ట గడువులోగా రిపోర్ట్ ఇవ్వాలని బీసీ కమిషన్ కు సూచించారు. బీసీ కమిషన్ రిపోర్ట్ ఆధారంగా పంచాయతీ ఎన్నికల నిర్వహణపై నిర్ణయం తీసుకోనున్నట్టు సమాచారం. వీలైనంత త్వరగా ఎన్నికల నిర్వహణకు అవసరమైన ప్రక్రియను పూర్తి చేయాలని అధికారులను రేవంత్ రెడ్డి ఆదేశించారు. గతంలోనూ సర్పంచ్ ఎన్నికలపై స్పందించిన సీఎం రేవంత్ రెడ్డి మహబూబ్ నగర్‌లో నిర్వహించిన సభలో కీలక వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆగస్టు 15 లోపు రైతులకు 2 లక్షల మేర రుణమాఫీ చేసి తీరుతామన్న సీఎం రేవంత్ రెడ్డి ఆ ప్రక్రియ పూర్తయిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలకు పోదామని కార్యకర్తలకు పిలుపునిచ్చారు.ఈ నేపథ్యంలో రుణమాఫీని ఆగస్టు 15 లోపల పూర్తి చేసి సెప్టెంబర్ లేదా అక్టోబర్‌లో సర్పంచ్ ఎన్నికలకు నగారా మోగించే అవకాశం ఉంది. ప్రస్తుతం రాష్ట్రంలో సర్పంచులు, ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవి కాలం ముగిసిన విషయం తెలిసిందే. కాగా త్వరలోనే సర్పంచ్, స్థానిక సంస్థల ఎన్నికలపై కీలక ప్రకటన చేయటంతో రాష్ట్రంలో మరోసారి ఎన్నికల పండుగ షురూ కానుంది. అది కూడా తెలంగాణలో అదిపెద్ద పండుగ అయిన బతుకమ్మ, దసరా సమయంలోనే వస్తుండటంతో రాష్ట్రంలో సందడి వాతావరణం నెలకొననుంది. మరోవైపు రుణమాఫీ చేసిన తర్వాతే సర్పంచ్ ఎన్నికలకు పోవాలనుకోవటంపై పెద్ద వ్యూహమే ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. రుణమాఫీ పూర్తిచేసి ఇచ్చిన మాట నిలబెట్టుకున్నామని చెప్తూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రచారం చేసుకునే అవకాశం ఉందని చెప్తున్నారు. ఇదే జరిగితే గ్రామాల్లో ఓట్లన్నీ కాంగ్రెస్‌కే పడతాయని రేవంత్ రెడ్డి మాస్టర్ ప్లాన్ వేసినట్టు అంచనా వేస్తున్నారు. మరి దీనిపై సీఎం రేవంత్ రెడ్డి క్లారిటీ ఇవ్వాల్సి ఉంది.

# కుట్రలు చేస్తే మూల్యం తప్పదు

వికృత ప్రయత్నాలు అన్ని సందర్భాల్లోనూ విఫలమయ్యాయి అయినా దానికి బుద్ధిరాలేదు చరిత్ర నుంచి ఆ దేశం ఎలాంటి గుణపాఠాలు నేర్చుకోలేదు ఉగ్రవాదం, సరిహద్దుల్లో దొంగ యుద్ధాలతో కవ్వింపు చర్యలకు తెగబడుతూనే ఉంది ఈ రోజు నేను మాట్లాడేది ఉగ్రవాదులను తయారుచేస్తున్న వారికి (పాక్ సైన్యాన్ని ఉద్దేశిస్తూ) నేరుగా వినబడతాయి తీవ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న వారికి నేను చెప్పేది ఒక్కటే వారి కుట్రలు ఎన్నటికీ ఫలించవు. మా సైన్యాలు ఉగ్రవాదాన్ని నలిపివేసి శత్రువులకు తగిన బుద్ధిచెబుతాయి" అని మోదీ పాక్‌పై విరుచుకుపడ్డారు.కార్గిల్ యుద్ధానికి లడఖ్ సాక్షిగా నిలుస్తుందని, అమరుల త్యాగాలకు గుర్తుగా విజయ్ దివస్‌ను జరుపుకుంటున్నామని ప్రధాని అన్నారు. మన సైనికులు శక్తికి, సహనానికి, వాస్తవాలకు ఈ విజయం ఓ నిదర్శనమని వ్యాఖ్యానించారు. లడఖ్‌బీ జమ్మూకశ్మీర్ అభివృద్ధి కోసం ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొడానికి భారత్ సిద్ధంగా ఉందని ఉద్ఘాటించారు. ఆర్టికల్ 370 రద్దుతో జమ్మూ కశ్మీర్ ప్రజలు సరికొత్త భవిష్యత్తు కోసం ఎదురుచూస్తున్నారని మోదీ అన్నారు. శ్రీనగర్‌లో జీ 20 సమావేశం నిర్వహించామని గుర్తుచేసుకున్నారు. ప్రతిష్మాత్మక కార్యక్రమాలకు కశ్మీర్ నిలయంగా మారిందన్నారు. కార్గిల్‌లో దొంగదెబ్బ తీసిన దాయాదికి ఆపరేషన్ విజయ్ ద్వారా భారత సైన్యం తగిన బుద్ధిచెప్పింది. 1999 మే 5న కార్గిల్‌లోకి చొరబడిన పాక్ సైన్యాలతో దాదాపు మూడు నెలల పాటు యుద్ధం కొనసాగించి జులై 26న పూర్తిగా అక్కడ నుంచి తరిమేశారు.

# ఆర్థిక శాఖపై శ్వేతపత్రం విడుదల

చాలా తక్కువగా ఉన్నాయి. పట్టణ ప్రాంతాలు తక్కువగా ఉండడం వల్ల ఆదాయం తక్కువ. సేవల రంగం అభివృద్ధి చెందితేనే రాష్ట్రం అభివృద్ధి సాధిస్తుంది. సేవల రంగం తెలంగాణకు వెళితే, ఏపీకి వ్యవసాయం వచ్చింది. ఏ ప్రభుత్వానికైనా వ్యవసాయ రంగంలో ఆదాయం తక్కువగా ఉంటుంది. 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో తలసరి ఆదాయం రూ.95 వేలుగా ఉంది. విభజన తర్వాత ఏపీ తలసరి ఆదాయం రూ.93,903. అదే సమయంలో తెలంగాణ తలసరి ఆదాయం రూ.1,24,104కి పెరిగింది.2014లో వ్యవసాయం ఏపీలో 33 శాతం, తెలంగాణలో 19 శాతం ఉండేది. 2014లో పరిశ్రమలు ఏపీలో 23 శాతం ఉంటే, తెలంగాణలో 19 శాతం ఉన్నాయి. 2014లో సేవల రంగం ఏపీలో 44 శాతం ఉంటే, తెలంగాణలో 61 శాతానికి విస్తరించింది. ఒక్క హైదరాబాద్ వల్లనే సేవల రంగంలో రెండు రాష్ట్రాల మధ్య 17 శాతం తేడా నెలకొంది. ఇక, రాష్ట్రానికి పోలవరం జీవనాడి వంటిది. పోలవరం పూర్తి చేస్తే ప్రతి ఎకరాకు నీరందుతుంది. ఏపీకి సుదీర్ఘ తీరప్రాంతం ఉండడం కలిసొచ్చే అంశం. అభివృద్ధి చేస్తే ఏపీ కూడా తెలంగాణతో సమానంగా ముందుకెళుతుంది. రూ.1167 కోట్లు ఖర్చు చేసి పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేశాం. పట్టిసీమ ప్రాజెక్టు పూర్తి చేయడం వల్ల రూ.44 వేల కోట్ల ఆదాయం చేకూరింది.

విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కడప ఎయిర్ పోర్టులు అభివృద్ధి చేశాం. కాకినాడ సెజ్ కు 8 వేల ఎకరాల భూమి సేకరిస్తే, గత ప్రభుత్వ హయాంలో అంతా మార్చేశారు. రాష్ట్రంలో 8 లక్షల మందికి పైగా నైపుణ్య శిక్షణ ఇచ్చాం. కానీ, 2019 తర్వాత తప్పుడు పాలనతో పరిస్థితి తారుమారైంది. అస్తవ్యస్త విద్యుత్ కొనుగోళ్ల విధానం ద్వారా రూ.12,250 కోట్ల మేర అదనపు భారం పడింది. అక్రమ ఇసుక తవ్వకాలతో రూ.7 వేల కోట్ల నష్టం వాటిల్లింది. రూ.9,750 కోట్ల మేర ఖనిజ సంపదను దోచుకున్నారు. 101.16 ఎకరాల మడ అడవులను ధ్వంసం చేస్తే, ఎన్జీటీ రూ.5 కోట్ల జరిమానా వేసింది. పెట్టుబడిదారుల విశ్వాసం కోల్పోగా అమరావతి, పోలవరం, శక్తి ఉత్పాదన రంగంలో కాంట్రాక్టులు రద్దయ్యాయి. ప్రభుత్వ అసమర్థత కారణంగా ఒక్క విద్యుత్ రంగంలోనే 1.29 లక్షల కోట్ల నష్టం వచ్చింది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఆయకట్టు నిర్ధారణలో జాప్యం కారణంగా రూ.45 వేల కోట్లు, డ్యామేజీలు, మరమ్మతులతో మరో రూ.4,900 కోట్లు, జల విద్యుత్ ఉత్పాదనలో జాప్యం కారణంగా రూ.3 వేల కోట్లు నష్టం వాటిల్లింది.

గత ప్రభుత్వ హయాంలో పరిశ్రమలకు వ్యతిరేక విధానం అవలంబించారు. మేం కేటాయించిన 227 ఎకరాల భూములను ఉపసంహరించుకుని, పరిశ్రమలను తరిమేశారు. మా హయాంలో 5 లక్షల కోట్లతో పరిశ్రమలు పనులు ప్రారంభించాయి. 20 లక్షల మంది విద్యార్థులకు స్కాలర్షిప్ లు ఇచ్చాం. ఎన్ని ఇబ్బందులు ఉన్నా సంక్షేమానికి బడ్జెట్ లో 34 శాతం ఖర్చు చేశాం. కానీ వీళ్లు అధికారంలోకి వచ్చాక పన్నులు విపరీతంగా పెంచేశారు. విద్యుత్ చార్జీలు పెరిగాయి, ఆర్టీసీ చార్జీలు పెంచారు, ఇసుక రేట్లు పెంచారు, పెట్రోల్ ధరలు పెంచారు, చివరికి చెత్త మీద కూడా పన్ను విధించారు. ఇవాళ్టికి రాష్ట్ర అప్పు రూ.9.74 లక్షల కోట్లు. ఇంకా కొన్ని లెక్కలు రావాల్సి ఉంది. తవ్వేకొద్దీ శవాలు బయటపడుతున్నట్టు అప్పులు బయటికొస్తున్నాయి. తలసరి అప్పు రూ.74,790 నుంచి రూ.1,44,336 పెరిగింది. మరోవైపు ఆదాయం 13.2 శాతం నుంచి 9.5 శాతానికి పడిపోయింది. తలసరి ఆదాయం తగ్గింది, తలసరి అప్పు పెరిగింది. మరి డీబీటీ అన్నారు కదా ఎక్కడికి కొట్టుకుపోయింది? ఎందుకు అప్పు చేయాల్సి వచ్చింది? పేదవాడికి ఉపయోగపడాల్సిన కార్యక్రమాలు చేయలేదన్న విషయం ఈ గణాంకాల ద్వారా చాలా స్పష్టంగా అర్థమవుతోంది" అంటూ చంద్రబాబు వివరించారు.

# ఎల్ఆర్ఎస్ కొత్త విధివిధానాలు

సమీక్షించారు. ఎల్ఆర్ఎస్ అమలు కోసం కొత్త జిల్లాల వారీగా బృందాలు ఏర్పాటు చేయాలని అధికారులకు భట్టి విక్రమార్క కీలక ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈ ఎల్ఆర్ఎస్‌ను పకడ్బందీగా అమలు చేయాలని భట్టి విక్రమార్క అధికారులు సూచించారు.ఈ ఎల్ఆర్ఎస్‌కు సంబంధించి రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికే 39 లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని వీలైనంత వేగంగా పరిష్కరించాలని అధికారులకు భట్టి సూచించారు. జిల్లాల వారీగా ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని సిబ్బంది కొరత ఉంటే ఇతర శాఖల నుంచి డిప్యుటేషన్‌పై తీసుకోవాలని భట్టి సూచించారు. సమావేశంలో ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి రామకృష్ణారావు, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి, రెవెన్యూ శాఖ ముఖ్యకార్యదర్శి నవీన్ మిత్తల్, రిజిస్ట్రేషన్ల శాఖ ముఖ్యకార్యదర్శి జ్యోతి బుద్ధ ప్రకాష్, గృహనిర్మాణ శాఖ ప్రత్యేక కార్యదర్శి వీపీ గౌతమ్ తదితరులు పాల్గొన్నారు.

# హామీలు అమలు చేయాల్సి వస్తుందనే బడ్జెట్ పెట్టడం లేదు

చంద్రబాబు ప్రభుత్వం ఉందన్నారు జగన్. పూర్థిస్థాయి బడ్జెట్ పెట్టే ధైర్యం చంద్రబాబుకు లేదని మోసపూరిత హామీలకు కేటాయింపులను ప్రశ్నిస్తారని భయపడుతున్నారని అన్నారు.

### ఏపీలో అప్పులు ఐదు లక్షల కోట్లే

14 లక్షల కోట్ల అప్పులు ఉన్నాయిని ఇప్పటి వరకు ప్రచారం చేసిన చంద్రబాబు గవర్నర్ ప్రసంగంలో 10 లక్షల కోట్ల అప్పులు చూపించారని జగన్ వివరించారు. ఇప్పుడు శ్వేత పత్రాలతో మభ్య పెట్టే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. ఈ ఏడాది జూన్ వరకు ఏపీ తీసుకున్న అప్పులు రూ.5 లక్షల 18 వేల కోట్లు మాత్రమేనని వివరించారు. 2014 నుంచి ఐదేళ్ల వరకు చంద్రబాబు హయాంలో 21.63 శాతం వడ్డీతో అప్పులు చేశారని జగన్ వివరించారు. వైసీపీ హయాంలో కేవలం 12.63 శాతం మాత్రమే అప్పులు చేశామన్నారు. తమ హయాంలో జరిగిన ఆర్థిక విధానాలను కేంద్ర ఎకనామిక్ సర్వే ప్రశంసించిందన్నారు.

### అన్నింటితో కలుపుకుంటే ఏడున్నర కోట్లే

2 లక్షల 72 వేల కోట్ల అప్పుతో 2019లో చంద్రబాబు తమకు ప్రభుత్వాన్ని అప్పగించారని తెలిపారు జగన్. ఇప్పుడు అది ఐదు లక్షల 18 వేల కోట్లకు చేరిందని గుర్తు చేశారు. మిగతా అప్పులు అంటే గ్యారంటీలు, విద్యుత్ ఒప్పందాలు, కలిపినా ఏడున్న లక్షల వరకు ఉంటుందని అన్నారు. కానీ చంద్రబాబు మాత్రం రాష్ట్రం అప్పులు 14 లక్షల కోట్లకు చేరిందని ప్రచారం చేశారని... గవర్నర్ ప్రసంగంలో కూడా అబద్దాలు చెప్పించారన్నారు.

### ప్రజలకు దాదాపు మూడు కోట్లు ఇచ్చాం

వైసీపీ అధికారంలోకి వచ్చేసరికి ఖజానాలో కేవలం వందల కోట్లు మాత్రమే ఉందని గుర్తు చేశారు. మధ్యలో కరోనా లాంటి ఇబ్బందులు వచ్చినా మేనిఫెస్టోలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామన్నారు. డీబీటీ ద్వారా రూ.2.71 లక్షల కోట్లు ప్రజలకు చేరవేశామని తెలిపారు. లెక్కచూసిన తర్వాత ఎవరు ఆర్థికంగా ధ్వంసం చేశారో అర్థం చేసుకోవాలన్నారు. వీటిని సభలో చెప్పాల్సి ఉంటుందనే చంద్రబాబు ప్రభుత్వం పూర్తిస్థాయి బడ్జెట్ పెట్టడం లేదన్నారు. గవర్నర్ కూడా ఆర్థిక శాఖను పిలిచి మాట్లాడాలని సూచించారు. ఈ మేరకు గవర్నర్‌కు లేఖ కూడా రాస్తామన్నారు జగన్.

# ధరణిపై సమీక్ష

అవసరమైతే ఈ విషయంలో అఖిల పక్ష సమావేశం నిర్వహించాలని, దీనిపై అసెంబ్లీలోనూ చర్చించి అందరి సూచనలు, అభిప్రాయాలకు అనుగుణంగా సమగ్రమైన చట్టం రూపొందించాలని ఆదేశించారు. కాగా, సమీక్ష సందర్భంగా ధరణి కమిటీ సభ్యులు పలు సూచనలు చేశారు. అయితే మరింత లోతుగా అధ్యయనం చేసిన తర్వాతే శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలని రేవంత్రెడ్డి సూచించారు. మార్పులు, చేర్పుల వల్ల కొత్త సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎలాంటి సవరణలు అవసరమనే అంశాలపై ప్రజాభిప్రాయాలు పరిగణనలోకి తీసుకోవాలని సూచించారు. రెవెన్యూ శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు కే.కేశవరావు, మాజీ మంత్రి కుందూరు జానారెడ్డి, ధరణి కమిటీ సభ్యులు ఎం. కోదండరెడ్డి, రేమండ్ పీటర్, ఎం.సునీల్ కుమార్ తో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, రెవెన్యూ శాఖ ఉన్నతాధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. మరోవైపు, సచివాలయంలో పంచాయతీ రాజ్శాఖపై సీఎం రేవంత్రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఆ శాఖకు సంబంధించిన పలు అంశాలపై సమీక్షించారు. పంచాయతీ ఎన్నికల కార్యాచరణపై డిప్యూటీ సీఎం, ఇతర మంత్రులతో సీఎం చర్చించారు. ఈ సమీక్షలో సీఎస్, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు పొంగులేటి, సీతక్క పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో వైన్ షాపులు బంద్

జరగనుంది. అత్యంత వైభవంగా జరగనున్న ఈ బోనాల వేడుకల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా పోలీసులు ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మద్యం షాపులు మూసేయాలని పోలీసులు నిర్ణయించారు. ఈ మేరకు హైదరాబాద్ సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. మహంకాళీ బోనాల పండుగ ను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ అంతటా.. నాన్ ప్రొప్రయిటరీ క్లబ్‌లు, స్టార్ హోటళ్లు, రెస్టారెంట్‌లతో సహా అన్ని వైన్స్ షాపులు జులై 28న మూసివేయాలని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి ఆదేశించారు. జూలై 28 ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు వైన్స్ షాపులతో పాటు బార్లు, కల్లు దుకాణాలు కూడా మూసేయ్యాలని ఆదేశించారు.సౌత్ ఈస్ట్ జోన్‌లో చాంద్రాయణగుట్ట, బండ్లగూడ ప్రాంతాల్లో ఆదివారం (జులై 28న) ఉదయం 6 గంటల నుంచి జులై 29న ఉదయం ఆరు గంటల వరకు మద్యం దుకాణాలు బంద్ ఉండనున్నాయి. ఇక సౌత్ జోన్‌లో చార్మినార్, కమాటిపురా, హుస్సేనీ ఆలం, ఫలక్‌నుమా, మొఘల్‌పురా, ఛత్రినాక, షాలిబండ, మీర్‌చౌక్ ప్రాంతాల్లో జూలై 28 ఉదయం 6 గంటల నుంచి రెండు రోజుల పాటు మద్యం దుకాణాలు బంద్ ఉంటాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. బోనాల నేపథ్యంలో రెండు రోజుల పాటు మద్యం షాపులు బంద్ ఉండటంతో మద్యం ప్రియులు ముందస్తు జాగ్రత్త పడుతున్నారు. అసలే ఆషాడం చివరి వారం అందులోనూ మహంకాళి బోనాలు కావటంతో నగరవాసులు బంధుమిత్రుందరినీ పిలిచి పెద్దఎత్తున దావత్‌లు ప్లాన్ చేసుకుంటున్నారు. దావత్ అంటే చుక్క, ముక్క ఉండాల్సిందే. ఈ నేపథ్యంలోనే వైన్స్ బంద్ ఉండటంతో ముందుగానే సరుకు తీసుకుని జాగ్రత్తపడుతున్నారు. దీంతో వైన్స్ దుకాణాల ముందు మద్యం ప్రియులు సందడి నెలకొంది.

# గోదావరి వరద బాధితులందరకీ సాయం

అమరావతి (ప్రశ్న న్యూస్)భారీ వర్షాలకు, వరదలకు దెబ్బతిన్న ప్రతి రైతును ఆదుకుంటామని చంద్రబాబు ప్రకటించారు. ఇళ్లు నీట మునిగిన ప్రతి కుటుంబానికి రూ.3 వేల తక్షణ సాయం అందించాలని అధికారుల్ని ఆదేశించారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు నష్టపోయిన ప్రజలను, రైతులను తమ ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని స్పష్టం చేశారు. వరదబాధిత ప్రాంతాలకు వెళ్లి అక్కడ బాధితులను పరామర్శించి, నష్టం అంచనాలను పరిశీలించాలని వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు, హోం శాఖ మంత్రి వంగలపూడి అనితలను ఆదేశించారు. ఆయా జిల్లాల మంత్రులు కూడా తమ ప్రాంతాల్లో జరిగిన నష్టం వివరాలను సేకరించి అందజేయాలని ముఖ్యమంత్రి సూచించారు. గోదావరి వరదలతో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, ఏలూరు జిల్లాల్లో పంటలు దెబ్బతిన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా మెట్ట ప్రాంతమైనప్పటికీ అక్కడ కూడా వరదల వల్ల కొంత నష్టం ఏర్పడింది. ప్రాథమిక అంచనాల మేరకు ఈ వరదల్లో 4,317 ఎకరాల్లో ఆకుమడులు పూర్తిగా దెబ్బతిన్నాయి. 1.06 లక్షల ఎకరాల్లో వరినాట్లు వేశారు. అదంతా కూడా వరద నీటి ముంపునకు గురైంది. 3,160 ఎకరాల్లో మొక్కజొన్న, 960 ఎకరాల్లో పత్తి పంటలకు నష్టం వాటిల్లింది. అయితే క్షేత్రస్థాయికి వెళ్లినప్పుడు ఈ నష్టం ఇంకా పెరిగే సూచనలున్నాయని ప్రభుత్వం చెబుతోంది. ప్రకృతి విపత్తు వచ్చినప్పుడు ప్రజలను పూర్తిగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉంటుందని చంద్రబాబు స్పష్టం చేశారు.

గతంలో హుదుద్, తిత్లీ తుపాన్లు వచ్చినప్పుడు కూడా ప్రజలకు సాయం చేశాం. ఇప్పుడు ఈ ఐదారు జిల్లాల్లో వచ్చిన విపత్తుల వల్ల నష్ట పోయిన వారందరికీ కూడా సాయం అందిస్తాం. వరద బాధితులందరికీ హామీ ఇస్తున్నా, ప్రతి కుటుంబాన్ని ఆదుకుంటామని చెప్తున్నా. వరదల్లో ముంపుకు గురైన ప్రతి కుటుంబానికి 25 కేజీల బియ్యం, కేజీ పప్పు, లీటరు పామాయిల్, కేజీ బంగాళ దుంపలు , కేజీ ఉల్లిపాయలు ఇస్తున్నాం. అవి ఒకవైపు ఇస్తూనే, గతంలో ఎన్నడూ ఇవ్వని విధంగా ఎక్కడైతే ఇళ్లలోకి వరద నీరు పూర్తిగా వచ్చి చేరిందో, ఎవరైతే పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారో వాళ్లందరికీ ఒక్కో కుటుంబానికి రూ.3వేల చొప్పున ఆర్థిక సాయం అందజేస్తామని ప్రకటించారు. తానే స్వయంగా వెళ్లి వరద బాధితులను పరామర్శించాలని అనుకున్నా కానీ నీతి ఆయోగ్ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీకి వెళ్లాల్సి ఉండటంతో కుదరడం లేదని చంద్రబాబు తెలిపారు. ఏఏ పంటలు ఎంతమేర నీట మునిగాయి, ఇన్‌పుట్ సబ్సిడీ ఎంత వరకు ఇవ్వొచ్చు, మళ్లీ రైతులు కోలుకోవాలంటే ఏం చేయాలి, ఏమివ్వాలనేది నాకు ఒకసారి వివరిస్తే ఆ ప్రకారం వాళ్లను ఆదుకునే బాధ్యతను ప్రభుత్వం తీసుకుంటుంది.

ఇక్కడ వచ్చిన వరదలకంటే, ఎగువ ప్రాంతాల్లో కురిసిన భారీ వర్షాల వల్ల ఎక్కువ నీళ్లు రావడంతో గోదావరి జిల్లాల్లో ఎక్కువ ప్రాంతం ముంపునకు గురైంది. బాధితులను ఆదుకునే విషయంలో ఇప్పుడుండే నిబంధనావళి కంటే కూడా ఎక్కువ సాయం అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు.

# బ్యారేజ్ కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) కాళేశ్వరం ప్రాజెక్టు గురించి బీఆర్ఎస్ పనిగట్టుకొని తప్పుడు ప్రచారం చేస్తోందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం గురించి తెలంగాణ సమాజం నిజాలు తెలుసుకోవాలన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా కీలక వ్యాఖ్యలు చేశారు. 35వేల ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టు ను రిడిజైన్ పేరుతో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టి బీఆర్ఎస్94వేల కోట్లు ఖర్చు చేసిందని ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. 90వేలకు పైగా ఖర్చు చేసినా కాళేశ్వరం పూర్తి కాలేదు పూర్తి కావాలంటే 1లక్ష 40వేల కోట్లకు ఖర్చు అవుతుందన్నారు. ఇప్పుడు కాళేశ్వరం ప్రాజెక్టు మైంటనేన్స్ కోసం ప్రతి ఏటా 15వేల కోట్లు ఖర్చు అవుతుందని ప్రాజెక్టు పూర్తి అయితే అన్ని ఖర్చులు కలిపి ప్రతీ ఏటా 25వేల కోట్లు అవుతుందని రిపోర్టులు బయట పెట్టారు. కేసీఆర్ ప్రభుత్వం ఇరిగేషన్ సెక్టార్ ను సర్వనాశనం చేసిందన్నారు. అధికారంలో ఉన్నా - ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ వాళ్ళు కాళేశ్వరం ను పిక్నిక్ స్పాట్ చేశారని మండిపడ్డారు.కాళేశ్వరం ప్రాజెక్టుకు మేడిగడ్డ గుండెకాయ అన్నారు. కాళేశ్వరం కట్టినప్పుడు బీఆర్ఎస్ కేసీఆర్ అధికారంలో ఉంది అది కుంగినప్పుడు కూడా కేసీఆర్ ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్నారన్నారు. కాళేశ్వరంను సర్వనాశనం చేసి మళ్ళీ ఇప్పుడు బీఆర్ఎస్ దొంగనాటకాలు ఆడుతోందనన్నారు. నీళ్లు ఎత్తిపోయారని అంటున్నారని కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో ఎన్డీఎస్ఏ సూచనల మేరకు ముందుకు వెళ్తామని స్పష్టం చేశారు. బ్యారేజిలో నీళ్లు వదలాలి చెప్పింది కాబట్టే మేము గేట్లు ఎత్తి పెట్టామని మేడిగడ్డ వద్ద నీళ్లు స్టోరేజ్ చేస్తే గోదావరి పరివాక ప్రాంతాలు మునుగుతాయన్నారు. కేటీఆర్ కంటే ఎన్డీఎస్ఏ కు తెలివి ఎక్కువ ఉంది అనుకుంటున్నామని సెటైర్ వేశారు. మీరే నాశనం చేసి మళ్ళీ మీరే పంప్ లను ఆన్ చేస్తా అనడం విడ్డూరమని అన్నారు. ఎల్లంపల్లి నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు ను అపరేట్ చేయాలని నిర్ణయం తీసుకున్నామని ఎల్లంపల్లి వద్ద రెండు మూడు రోజుల్లో పంపింగ్ మొదలు పెడతామని ఉత్తమ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. అన్నారం 11 మీటర్ల వద్ద పంపింగ్ స్టార్ట్ చేద్దాం అనుకున్నాం కానీ అన్నారం బ్యారేజి వద్ద 5 మిటర్లకే బుంగలు పడిందన్నారు. మా ప్రభుత్వం ఎన్డీఎస్ఏ సూచనల మేరకు మూడు బ్యారేజీల నుంచి నీళ్లను వదిలేయాలని నిర్ణయించామని స్పష్టం చేశారు. మేడిగడ్డ పర్యటనకు వెళ్లిన కేటీఆర్ ఆగస్ట్ 2 లోపు కాళేశ్వరం ప్రాజెక్ట్ లోని మోటార్లను ఆన్ చేసి నీటిని ఎత్తిపోయకుంటే 50 వేల మంది రైతులతో కలిసి మోటార్లను మేమే ఆన్ చేస్తామని వార్నింగ్ ఇచ్చారు. కేసీఆర్ మీద కక్షతో రైతుల నోట్లో మట్టికొట్టే దుర్మార్గపు ఆలోచన చేయవద్దని కాంగ్రెస్ ప్రభుత్వానికి సూచించారు. పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. ఈ నీటిని సకాలంలో ఎత్తిపోసుకుంటే శ్రీరాంసాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేర్, రంగనాయకమ్మ సాగర్, కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ జలాశయాలను నింపుకొని నీటి కొరత లేకుండా చేసుకోవచ్చని అన్నారు. దీనిపైనే ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పందించారు.

# ఆగస్టు 2 డెడ్ లైన్

ఎమ్మెల్సీలు, ఇతర నాయకుల బృందం రెండు రోజుల పాటు కాళేశ్వరం ప్రాజెక్ట్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించింది. గురువారం సాయంత్రం కరీంనగర్ లోని ఎల్ఎండీ ప్రాజెక్ట్ ను బీఆర్ఎస్ బృందం పరిశీలించింది. శుక్రవారం ఉదయం కన్నెపల్లి పంప్ హౌస్ తో పాటు మేడిగడ్డ బ్యారేజ్ ను బీఆర్ఎస్ నాయకులు సందర్శించారు. మధ్యలో కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి దర్శించుకున్నారు. అక్కడే గోదావరి నదికి ప్రత్యేక పూజాలు చేశారు. కన్నెపల్లి పంప్ హౌస్ పరిశీలించిన తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. రాజకీయాల కోసం రైతులను బలి పెట్టవద్దని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. శ్రీరాం సాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేరు, ఎల్లంపల్లి లో నీరు లేని కారణంగా రైతుల పంటలు ఎండిపోయే పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు గోదావరి ఎగువన నీటి కరువు ఉంటే మేడిగడ్డ వద్ద మాత్రం పదిలక్షల క్యూసెక్కుల నీళ్లు వృథాగా పోతున్నాయన్నారు. ఈ నీటిని సకాలంలో ఎత్తిపోసుకుంటే శ్రీరాంసాగర్, ఎల్ఎండీ, మిడ్ మానేర్, రంగనాయకమ్మ సాగర్, కొండ పోచమ్మ సాగర్, మల్లన్న సాగర్ జలాశయాలను నింపుకొని నీటి కొరత లేకుండా చేసుకోవచ్చని అన్నారు.

### కరువు నివారణ కోసం

తెలంగాణలో కరువు అనే మాట వినపడొద్దని ఈ ప్రాజెక్టును నిర్మించారన్నారు. బీఆర్ఎస్ పాలనలో ఎప్పుడూ నీటి సమస్య లేదని వివరించారు. గతంలో నీటి సమస్య ఉండేదని రాష్ట్ర ప్రభుత్వం అసత్య ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం పంటల సాగు కోసం నీరు ఇచ్చే పరిస్థితి లేదని కేటీఆర్ చెప్పుకొచ్చారు. శ్రీరాంసాగర్‌లో నీళ్లు లేవు, ఎల్ఎండీలో 5 టీఎంసీలు మాత్రమే ఉన్నాయన్నారు. మిడ్ మానేరులోనూ 5 టీఎంసీలు శ్రీరాంసాగర్ సామర్థం 90 టీఎంసీలు అయితే ఇప్పుడు 25 టీఎంసీలు మాత్రమే ఉన్నాయని వివరించారు.

### కేటీఆర్ పిలుపు

కాళేశ్వరం ప్రాజెక్టుతో కరువు ప్రాంతాలకు సాగునీరు అందుతుందని చెప్పారు హైదరాబాద్‌కు కూడా మంచినీళ్లు అందించొచ్చని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూడు రోజులకు ఒకసారి తాగునీరు అందిస్తున్నారన్నారు. పది లక్షల క్యూసెక్కుల నీరు వృథాగా కిందకు పోతున్నాయని వివరించారు. కాళేశ్వరం దగ్గర గోదవారి ఉధృతంగా ప్రవహిస్తున్నది. రిజర్వాయర్లు మాత్రం గొంతెండి ఎడారిలాగా మారాయని కేటీఆర్ విమర్శించారు. ఆరు నెలలు రాజకీయం చేద్దాం నాలుగున్నరేండ్లు ప్రజల కోసం కష్టపడి పనిచేద్దామని పిలుపునిచ్చారు.

### కేసీఆర్ పై కోపంతోనే

కానీ కేసీఆర్ పై కోపం, రాజకీయ కక్ష ల కారణంగానే నీటిని ఈ ప్రభుత్వం ఎత్తిపోయటం లేదని కేటీఆర్ విమర్శించారు. పైన నుంచి నీళ్లు వచ్చే పరిస్థితి లేదని ఇప్పుడు నీటిని ఎత్తిపోయకుంటే వానాకాలం పంట కూడా ఎండిపోయే పరిస్థితి ఉంటుందన్నారు. గతేడాది తమ ప్రభుత్వం సకాలంలో నీటి ఎత్తిపోసి ఎల్ఎండీ, మిడ్ మానేర్ సహా రంగనాయకమ్మ, మల్లన్న సాగర్ వరకు నీటిని తరలించిందని గుర్తు చేశారు. కానీ ఈ ప్రభుత్వం రైతుల పంటలు ఎండిపోయిన సరే కేసీఆర్ కు పేరు రావద్దన్న దురుద్దేశంతో వ్యవహరిస్తోందని మండిపడ్డారు. గత డిసెంబర్-జనవరిలో కూడా రైతులకు నీళ్లు ఇవ్వాలని కోరితే రాజకీయ ప్రయోజనం కోసం రైతుల పంటలను ఎండబెట్టారని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# దిల్సుక్ నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో నిందితుడిగా ఉన్న ఇండియన్ ముజాహిద్దీన్ ఉగ్రవాది మృతి

**హైదరాబాద్** చర్లపల్లి జైలులో ఖైదీగా ఉన్న సయ్యద్ మక్బూల్(52) మృతి చెందాడు.మక్బూల్ దిల్సుక్ నగర్ బాంబు బ్లాస్ట్ కేసులో నిందితుడిగా ఉన్నాడు. అనారోగ్యంతో చికిత్స పొందుతూ గాంధీలో మృతి చెందాడు. దేశవ్యాప్తంగా జరిగిన పలు బాంబు దాడుల్లో మక్బూల్ హస్తం ఉన్నట్లు ఎన్ ఐ ఏ గుర్తించింది. దిల్సుక్ నగర్ బ్లాస్ట్ కేసులో ఢిల్లీ కోర్టు గతేడాది జీవిత ఖైదు విధించింది. అప్పటి నుంచి తీహాడ్ జైల్లో శిక్ష అనుభవిస్తున్న మక్బూల్ ను ఆరు నెలల క్రితం హైదరాబాద్, తెలంగాణలో నమోదైన కేసుల కారణంగా ట్రాన్సిట్ వారెంట్ పై తీసుకొచ్చారు.

# షిర్డీ ట్రైన్‌లో దోపిడి

**సికింద్రాబాద్** దొంగలు హల్ చల్ చేసిన షిరిడి సాయి నగర్- కాకినాడ పోర్ట్ ట్రైన్ శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ చేరుకుంది. బాధితులు దొంగతనం సుమారు అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో దోపిడీ జరిగినట్లు చెప్తున్నారు. 30 మంది కి పైగా బాధితుల లగేజీ బ్యాగ్ లు, మని పర్సులు... మొబైల్ ఫోన్లు ఎత్తుకెళ్లినట్టు చెప్పారు. సుమారు 30 లక్షల విలువ చోరీ అయినట్టు సమాచారం.. బి3,బి4,బి5 ఏసీ కోచ్ లలో ప్రయాణిస్తున్న ప్రయాణికులను దోపిడికి గురయ్యారు. నిద్ర లో ఉండగా దోపిడీ జరిగినట్లు తెలిపారు. పర్భని దగ్గర జరిగినట్లుగా అనుమానిస్తున్నారు.

# వికలాంగుల శాఖ డైరెక్టర్ శైలజ, ఏడీ రాజేందర్‌ను వెంటనే సస్పెండ్ చేయాలి.

**హైదరాబాద్:** జులై7న మలక్ పేట అంద బాలికల వసతి గృహంలో 3వ తరగతి చదివే 8ఏళ్ల అంద బాలికపై హాస్టళ్లలో బాత్రూమ్స్ క్లిన్ చేసే నరేష్ అనే వ్యక్తి అఘాయిత్యానికి పాల్పడితే...ఆ విషయం ను దాచిన హాస్టల్ వార్డెన్ స్వప్న బాధితురాలు తల్లిదండ్రులను పిలిచి అప్పగించి అసలు విషయం కప్పి ఉంచి పాప మెర్చుర్ అయ్యి బ్లీడింగ్ అవుతుందని తప్పు తోవ పట్టించడం,పోలీసులు కూడా 15 రోజులు విషయం బయటకు రాకుండా చేయడం పై వికలాంగుల హక్కుల సంఘాలు, ప్రజా సంఘాలు భగ్గుమన్నాయి.శుక్రవారం మలక్ పేట అంద బాలికల వసతి గృహం ముందు వికలాంగుల హక్కుల పోరాట సమితి అధ్యక్షులు అందె రాంబాబు ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. అందుల హాస్టల్ లో 8 ఏళ్ల బాలికపై అఘాయిత్యం జరిగితే గోప్యంగా ఉంచి,బాలికను హాస్పిటల్ కు తరలించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వార్డెన్, పర్యవేక్షణ చేయని శాఖ డైరెక్టర్ శైలజ,అసిస్టెంట్ డైరెక్టర్ రాజేందర్ ను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు.శాఖ మంత్రి సీతక్క వార్డెన్ స్వప్న ను సస్పెండ్ చేయడాన్ని స్వాగతిస్తూనే, విచారణ కమిటీ లో డైరెక్టర్, అసిస్టెంట్ డైరెక్టర్ ను వేయడాన్ని ఖండించారు.బాధితురాలుకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. నిందితుడు నరేష్ ను ఉరి తీయాలని డిమాండ్ చేశారు.ఘటన జరిగి ఇన్ని రోజులలో చర్యలు తీసుకోవడంలో అలసత్వం వహించిన పోలీసులపై కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# తెలుగువారు కళకు ప్రాధాన్యం ఇస్తారు

## దేవర విశేషాలను వివరించిన జాన్వీకపూర్



బాలీవుడ్ బ్యూటీ జాన్వీకపూర్ టాలీవుడ్ అగ్ర హీరో ఎన్టీఆర్‌పై ప్రశంసల వర్షం కురిపిస్తోంది. గత నాలుగు రోజులుగా ఆమె తాజా చిత్రం 'ఉలఝ్' సినిమా ప్రమోషన్లో బిజీగా ఉంది. ప్రతి ఇంటర్వ్యూలోనూ తారక్ గురించి ప్రస్తావిస్తోంది. అతని యాక్టింగ్, డాన్స్ గురించి పదేపదే చెబుతోంది. వీరిద్దరూ కలిసి 'దేవర' చిత్రంలో నటిస్తున్నారు. ప్రస్తుతం షూటింగ్ ఆఖరి దశలో ఉంది. ఈ మేరకు ఇచ్చిన ఇంటర్వ్యూలో దేవర సినిమా షూటింగ్ అనుభవాలను షేర్ చేశారు జాన్వీ కపూర్. 'తెలుగువారి పనితీరు నాకు ఎంతో ఇష్టం. వారు కళను, సినిమాను గౌరవిస్తారు వారి వ్యవహారం హుందాగా ఉంటుంది. కథపై నమ్మకంతో పని చేస్తారు. ప్రస్తుతం నేను 'దేవర'లో నటిస్తున్నా. జూనియర్ ఎన్టీఆర్ ఎనర్జిటిక్ హీరో. ఆయన రాగానే సెట్‌కే కళ వస్తుంది. అందరూ ఉత్సాహంగా ఉంటారు. ఇటీవల జరిగిన షెడ్యూల్‌లో మా ఇద్దరిపై ఓ పాటను చిత్రీకరించారు. తారక్ డాన్స్ వేగాన్ని చూసి ఆశ్చర్యపోయాను. ఎన్టీఆర్ ఒక్క సెకనులో దేన్నైనా నేర్చుకోగలరు. అదే విషయాన్ని నేర్చుకోవడానికి నాకు 10 రోజులు పడుతుంది. ఆయనతో తర్వాత పాట షూటింగ్ కోసం ఇప్పటి నుంచే ప్రాక్టీస్ చేస్తున్నా. దర్శకుడు కొరటాల శివ ఎప్పుడూ ప్రశాంతంగా ఉంటారు. ఏ విషయమైనా సున్నితంగా చెబుతారు. ఆయనతో కలిసి పనిచేయడం ఈజీగా ఉంది' అని అన్నారు. వ్యక్తిగత విషయాల గురించి చెబుతూ 'ఎంత ఎదిగినా ఒదిగి ఉండాలని నా తల్లిదండ్రులు నేర్పారు. వాళ్లతో పాటు నా ఫ్యాన్స్ నన్ను చూసి గర్వించేలా ఉంటాను. ప్రస్తుతం సంతోషకరమైన జీవితాన్ని గడుపుతున్నాను. రిలేషన్ గురించి వెల్లడించే సమయం లేదు. ఇటీవల ఆరోగ్యపరంగా కొంచెం ఇబ్బంది పడ్డాను. ఇప్పుడే కోలుకుంటున్నా' అని జాన్వీ చెప్పారు.

## నీహారిక నిర్మాతగా


# కమిటీ కుర్రోళ్లు



నిహారిక కొణిదెల సమర్పణలో రూపొందిన తాజా చిత్రం 'కమిటీ కుర్రోళ్లు' ట్రైలర్ విడుదలయ్యింది. సందీప్ సరోజ్, యశ్వంత్ పెండ్యాల, ఈశ్వర్ రాచిరాజు, త్రినాథ్ వర్మ, ప్రసాద్ బెహరా ప్రధాన పాత్రలు పోషించారు. యదువంశీ దర్శకుడు. ఇప్పటికే చిత్రీకరణ పూర్తి చేసుకున్న ఈ మూవీ ఆగస్టు 9న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈసందర్భంగా శుక్రవారం చిత్ర ట్రైలర్ విడుదలైంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన సిద్ధూ జొన్నలగడ్డ.. ఇది మంచి విజయాన్ని అందుకోవాలని కోరుకున్నారు. ఈ ట్రైలర్ విడుదల కార్యక్రమంలో భాగమైనందుకు ఆనందిస్తున్నా. నాకు ఈ అవకాశాన్ని ఇచ్చినందుకు థాంక్యూ. ఇది చిన్న సినిమా కాదు. కొత్త వాళ్లతో ఇలాంటి విభిన్నమైన చిత్రాన్ని తెరకెక్కిస్తున్నందుకు నిహారికను మెచ్చుకోవాలి. ఓవైపు వ్యాఖ్యాతగా, హీరోయిన్‌గా చేస్తూనే చిత్రాలను నిర్మించడం అంత సులభం కాదు. ఆమెలో ఒక వ్యాపారవేత్తను చూస్తున్నా. ఈ సినిమా మంచి వసూళ్లు అందించాలని కోరుకుంటున్నా. తెలుగు సినిమా ఇప్పుడు మంచిస్థాయిలో ఉంది. ప్రపంచవ్యాప్తంగా మన సినిమా గురించే మాట్లాడుకుంటున్నారు. తక్కువ బ్జడెట్‌తో నిర్మితమైన చిత్రాలను సైతం ప్రోత్సహిస్తూ మనం మరింత ఉన్నత శిఖరాలకు వెళ్తున్నాం అని తెలిపారు. ఈసందర్భంగా నిహారిక తమ సినిమా కోసం కష్టపడిన ప్రతిఒక్కరికీ థాంక్యూ చెప్పారు.

# 'మార్ ముంతా ఛోడ్ చింతా' మాస్ డ్యూయెట్

## ఎవరినీ కించపరిచే ఉద్దేశ్యం లేదు: మణిశర్మ




రామ్ పోతినేని-పూరి జగన్నాథ్ కాంబినేషన్‌లో రూపొందుతున్న చిత్రం 'డబుల్ ఇస్మార్ట్' కావ్యా థాపర్ కథానాయిక. ఆగస్టు 15న ఈ మాస్ చిత్రం ప్రేక్షకుల ముందుకురానుంది. ఇటీవల దీనినుంచి 'మార్ ముంతా ఛోడ్ చింతా' అనే మాస్ పాటను విడుదల చేసిన సంగతి తెలిసిందే. ఆ పాట మంచి ప్రేక్షకాదరణను సొంతం చేసుకుంది. మణిశర్మ సంగీత దర్శకత్వంలో రాహుల్ సిప్లిగంజ్ దాన్ని ఆలపించారు. తాజాగా ఈ పాటకు సంబంధించిన పలు ఆసక్తికర విశేషాలు వీళ్లిద్దరూ పంచుకున్నారు. మా ఇద్దరి కాంబినేషన్‌లో చాలా విభిన్నమైన పాటలు వచ్చాయి. పోకిరిలోని 'డోలె డోలె', ప్రభాస్ 'ఏక్ నిరంజన్'లోని పాటలు, పవన్‌కల్యాణ్ సినిమాలోని 'మెలికల్ తిరుగుతుంటే అమ్మాయో' వంటి పాటలు హిట్‌గా నిలిచాయి. పూరీ జగన్నాథ్ పాట కాన్సెప్ట్‌ను ఐదు నిమిషాల్లో చెప్పేస్తారు. నాకు పూర్తి స్వేచ్ఛనిస్తారు. 'ఇస్మార్ట్ శంకర్'లో వచ్చిన 'దిమాక్ ఖరాబ్'ను 'మార్ ముంతా ఛోడ్ చింతా' పాట మరిపించాలని చెప్పారు. చాలా కష్టమనుకున్నాను. 2 రోజులు ఆలోచించా. చివరకు షాపింగ్‌కు వెళ్తూ ట్యాక్సీలో ఓ ట్యూన్ విన్నా. అలా ఈ పాట ప్రయాణం మొదలైంది. అది సంచలనం సృష్టించింది. కొన్ని వింతలు మన ప్రమేయం లేకుండా జరుగుతాయి. వాటిని మనం ఎంజాయ్ చేయాలంతే. చాలామంది ఈ పాటను ఐటెమ్ సాంగ్ అనుకుంటున్నారు. కానీ, ఇది డ్యూయెట్. సోషల్ మీడియాలో వచ్చే మీమ్స్ ఆధారంగా దీని లిరిక్స్ రాశాం. కేసీఆర్ గారంటే అందరికీ గౌరవం ఉంది. ఆయన సరదాగా చెప్పిన ఓ పదాన్ని ఇందులో తీసుకున్నామంతే. ఎవరినీ నొప్పించడం మా ఉద్దేశం కాదు. నా 27 ఏళ్ల కెరీర్‌లో నేను ఎవరినీ నొప్పించలేదు. ఈ పాటలో కేసీఆర్‌ను ఒకసారి తలచుకున్నాం. దయచేసి అలానే అందరూ భావించండి. ఇది కేవలం వినోదం కోసమే అన్నారు.

# పాత కథకు కొత్తగా రంగులు

## రాజ్‌తరుణ్ పురుషోత్తముడు మూవీ



రాజ్‌తరుణ్‌కు ప్రస్తుతం గడ్డుకాలం నడుస్తోంది. అటు కెరీర్‌పరంగా సరైన హిట్ లేదు, ఇటు వ్యక్తిగత జీవితంలోని వివాదాలు తన ఇమేజ్‌ను మసక బారుస్తున్నాయి. ఇలాంటి తరుణంలో వచ్చిన 'పురుషోత్తముడు' శుక్రవారం విడుదలయ్యింది. రచిత్ రామ్ (రాజ్ తరుణ్) పుట్టుకతోనే కోటీశ్వరుడు. భారత్‌లోని గొప్ప వ్యాపారవేత్తల్లో ఒకరైన పీఆర్ గ్రూప్స్ అధినేత ఆదిత్య రామ్ (మురళీ శర్మ) తనయుడు. లండన్‌లో చదువులు పూర్తి చేసుకుని దేశానికి తిరిగొస్తాడు. అతను వచ్చీ రాగానే పీఆర్ గ్రూప్స్ కొత్త సీఈవోగా నియమించాలని ఆదిత్య రామ్ నిర్ణయించుకుంటాడు. కానీ, దానికి రచిత్ పెద్దమ్మ వసుంధర (రమ్యకృష్ణ) అడ్డు చెబుతుంది. కంపెనీ బైలా ప్రకారం సీఈవోగా ఎంపికవ్వాల్సిన వ్యక్తి ఎవరైనా సరే 100రోజుల పాటు ఓ సామాన్యుడిలా అజ్ఞాత జీవితం గడపాల్సిందేనని పట్టుబడుతుంది. దీంతో రచిత్ తనని తాను నిరూపించుకునేందుకు ఇంటి నుంచి బయటకొచ్చేస్తాడు. ఈ క్రమంలోనే ఆంధ్రప్రదేశ్‌లోని కడియం సమీపంలో ఉన్న రాయపులంక అనే పల్లెటూరికి చేరుకుంటాడు. మరి అక్కడికి వెళ్లాక రచిత్ రామ్ జీవితం ఎన్ని మలుపులు తిరిగింది?ఓ రైతు కూలీగా కొత్త జీవితాన్ని ప్రారంభించిన అతను.. ఆ తర్వాత ఆ ఊరి పూల రైతుల్ని కాపాడేందుకు ఎలాంటి సాహసాలు చేశాడు? రచిత్‌కు.. అమ్ము (హాసినీ సుధీర్)కు మధ్య చిగురించిన ప్రేమ ఎలాంటి మలుపు తిరిగింది? అన్నది మిగిలిన కథ. కోటీశ్వరుడైన కుర్రాడు కొన్ని వ్యక్తిగత లక్ష్యాల కోసం అన్నీ వదులకొని ఓ సామాన్యుడిలా కొన్నాళ్లు అజ్ఞాత జీవితం గడపాల్సి రావడం.. ఈ క్రమంలో ఓ పల్లెటూరికి వచ్చి అక్కడ సమస్యల్ని పరిష్కరించి ఆ ఊరికి దేవుడిగా మారడం.. ఈ తరహా కథాంశాలు వెండితెరకేం కొత్త కాదు. 'పురుషోత్తముడు' కూడా ఆ తాను ముక్కే. దర్శకుడు రాసిన కథలోనూ.. తెరపై ఆవిష్కరించ డంలోనూ ఏమాత్రం కొత్తదనం కనిపించదు. ఇది ఓ కోణంలో 'శ్రీమంతుడు'కు పాత వెర్షన్‌లా.. ఇంకో కోణంలో 'బిచ్చగాడు'కు అప్‌డేట్ వెర్షన్‌లా కనిపిస్తుంది. పాత్ర పరిచయం, కథా నేపథ్యంతో సినిమాను త్వరగానే మొదలు పెట్టిన దర్శకుడు రాయపులంక చేరాక, మరీ నెమ్మదిగా సాగుతుంది. హీరో-హీరోయిన్ పరిచయం, ప్రేమ మాత్రం ప్రేక్షకులకు కాస్త కాలక్షేపాన్ని ఇస్తుంది. ఎప్పుడైతే హీరో రాయపులంక పూల రైతులకు జరుగుతున్న అన్యాయాలపై తిరగబడేందుకు సిద్ధపడతాడో.. అక్కడి నుంచి కథ కాస్త వేగం పుంజుకుంటుంది.అయితే ప్రథమార్ధం వరకు పడుతూ లేస్తూ సాగిన కథనం.. ద్వితీయార్ధానికి వచ్చే సరికి పూర్తిగా గాడి తప్పింది.

కథలో ఎక్కడా బలమైన సంఘర్షణ కనిపించదు. ప్రతినా యకుడి పాత్రని కూడా శక్తి మంతంగా తీర్చిదిద్దుకోలేక పోయారు. ఆ నేపథ్యంలో వచ్చే సన్నివేశాలు పెద్దగా రక్తి కట్టలేదు.

## రైటర్‌గా మారిన నటుడు నాని




'హాయ్ నాన్న' తో ఇటీవల మంచి విజయాన్ని అందుకున్న నటుడు నాని తదుపరి సినిమా పనుల్లో బిజీగా ఉన్నారు. ఇదిలాఉండగా, ఆయనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయం నెట్టింట వైరల్‌గా మారింది. ఆయన రైటర్‌గా మారినట్లు తెలుస్తోంది. 'హిట్ 3' కోసం ఆయన కథ రాస్తున్నారని.. దానిని ఆధారంగా చేసుకుని దర్శకుడు శైలేశ్ కొలను స్క్రిప్ట్ సిద్ధం చేయనున్నారని వార్తలు చక్కర్లు కొడుతున్నాయి.ఇటీవల తెలుగులో వచ్చిన క్రైమ్ థ్రిల్లర్ చిత్రాల్లో 'హిట్'కు విశేష ప్రేక్షకాదరణ సొంతమైంది. 'హిట్' యూనివర్స్‌లో భాగంగా ఇప్పటికే రెండు చిత్రాలు విడుదలై మంచి విజయాన్ని అందుకున్నాయి. దర్శకుడిగా శైలేశ్‌కు గుర్తింపు తెచ్చిపెట్టాయి. వీటికి కొనసాగింపుగా 'హిట్ 3' తెరకెక్కించనున్నట్లు దర్శకుడు ఇప్పటికే ప్రకటించారు. ఇందులో నాని హీరోగా కనిపించనున్నారు. అర్జున్ సర్కార్‌గా నటించనున్నారు. అయితే, ఈ చిత్రంలో రానా ప్రతినాయకుడి పాత్ర పోషించనున్నారని సమాచారం. శ్రద్ధా శ్రీనాథ్ కథానాయికగా కనిపించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. నాని ప్రస్తుతం 'సరిపోదా శనివారం' కోసం వర్క్ చేస్తున్నారు. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో ఇది తెరకెక్కుతోంది. నాని-వివేక్ ఆత్రేయ కాంబినేషన్‌లో విభిన్నమైన కథతో తెరకెక్కుతున్న రెండో సినిమా ఇది. ఇందులో నాని మాస్‌లుక్‌లో కనిపించనున్నారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయిక. ఎస్.జె.సూర్య కీలకపాత్రలో నటిస్తున్నారు. ఇది చిత్రీకరణ దశలో ఉంది.

